RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 45 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం, ఆగస్టు, 2, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 45 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday, August, 2, 2025 | PAGES : 8 RS : 4 /- |



గుజరాత్‌లో పర్యటించిన

## ఒమర్ అబ్దుల్లా

### ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

న్యూఢిల్లీ, : జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు.




ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్

## విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, : జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా తో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టిం ది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుద లైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుం దని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివా ర్యమైం ది. పార్లమెంటు- వర్షాకాల సమావే శాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవినివీడారు. ఈనేపథ్యంలో ఎన్నిక షెడ్యూ ల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయ నుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కాను న్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూట మి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమం త్రి నీతీశ్‌కుమార్,జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే.



హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి

## రేవంత్ రెడ్డికి ఊరట

- ప్రజాప్రతినిధుల కోర్టులో నమోదైన కేసును
- కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన ఒక కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.ఏం జరిగింది?: గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నాయకుడు కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు.



శ్రావణ మాసంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు

## ఇస్తాం

### మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు..!

తిరుమలగిరి,తెలంగాణ దిశ : తెలంగాణాలో అందరి ఆశీర్వాదంతో ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తు వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో ప్రతి కుటుంబంలో ఆనందోత్సవాలు వెలువెత్తుతున్నాయని రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి హైదరాబాద్ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని లీ ప్యాలెస్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు మంత్రి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్తగా పెళ్లి అయి రేషన్ కార్డులు పొందలేని పరిస్థితి ఉండేదని, అంతేకాకుండా కొత్తగా ఇంట్లో పుట్టిన పిల్లలకు కూడా రేషన్ కార్డులు పేర్లు ఎక్కించలేని పరిస్థితులతో ప్రజలు ఎన్నో అవస్థలు పడేవారని అన్నారు.

తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ

## ముందుంటారు

### సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ దిశ : అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు.”తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందు ంటారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నా. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి



రాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉ ద్యమాలు ఉపయోగపడ్డాయి.



బీహార్‌లో ముసాయిదా

## ఓటర్ల జాబితా

- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి
- సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన

న్యూఢిల్లీ: బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపే ర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- ’ క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల’ పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు.



సాగునీటి జలాలపై అవగాహన

## తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,తెలంగాణ దిశ : సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకు ంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని,

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ..



కాళేశ్వరం రిపోర్ట్..

## అధికారులపై చర్యలేవి..?

కరీంనగర్,తెలంగాణ దిశ : కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు అంటూ మొదటి నుంచి బలంగా విమర్శి స్తూ వచ్చి న కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత విచారణ సంస్థల సిఫా రసుల ప్రకారం చర్యలు తీసుకోవ డంలో మాత్రం అంత వేగంగా అడు గులు వేయడం లేదు. 2023 డిసెం బరులో ప్రభుత్వాన్ని ఏర్పా టు చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజలెన్స్ విచారణకు ఆదేశించ డం.. ఆపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చాలా వేగంగా సాగింది. అయితే విజిలెన్స్ విచారణ నివేదిక వచ్చిన ప్పటికీ.. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపె డుతుందనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుపై..



## కేసీఆర్ డైరక్షన్‌లో కవిత..?

హైదరాబాద్,తెలంగాణ దిశ : కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు భేటీలో ఏం జరిగింది. ఏ విషయాలపై ప్రధానంగా చర్చ జరిగింది అనే విషయంలో ఆసక్తికరమైన వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మిగతా విషయాలపై ఏం చర్చ జరిగినా, ప్రధానంగా జాగృతి అధ్యక్షురాలు, తన చెల్లెలు కవితపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ కు కేటీఆర్ అడిగారని, ఆ విషయంపై కేసీఆర్ ససేమిరా అనడంతో తండ్రి, కొడుకు మధ్య అభిప్రాయ బేధం నెలకొందని మీడియా కథనాలు రావడంతో తెరవెనుక ఏం జరుతుందని ఆసక్తికరమైన చర్చ ఊపందుకుంది. అది ఏ పరిస్తితులకు దారి తీస్తుందో అని పార్టీలో గందరగోళం ఆవరించింది.బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ స్టాండ్, స్థానిక సంస్థల ఎన్నికలకు ఏవిధంగా సంసిద్ధం కావాలి అనే విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది.

మేం గుర్తించిన అణుబాంబు పేలితే..

## ఇసి గల్లంతే

### రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ :తాము అణుబాంబు వంటి ఆధారాన్ని గుర్తించామని, అది పేలితే భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) కనిపించకుండా పోతుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందనడానికి 100శాతం సాక్ష్యాలు ఉన్నాయని అన్నారు. పార్లమెంట్ ఆవరణలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మొదట మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికలపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఆ తర్వాత, కాంగ్రెస్ ఒక అడుగు ముందుకు వేసి, మహారాష్ట్రలో ఓట్ల గల్లంతుపై రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు చేపట్టిందని అన్నారు. ఇది బహిరంగమైనప్పటికీ.. మూసి వున్న కేసని, బిజెపి కోసం ఎన్నికల కమిషన్ ఓట్లు చోరీ చేసేందుకు యత్నిస్తోందని అన్నారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌పై చర్చ కోరుతూ ఇండియా ఫోరం నేతలు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖను సమర్పించిన రోజునే రాహుల్ గాంధీ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

# ప్రభుత్వ భూముల కబ్జాలకు అడ్డాగా మారిన నిజాంపేట్

## - నిజాంపేట్ మోడల్ కార్పొరేషన్ కాదు కబ్జాల కార్పొరేషన్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ భూముల కబ్జాలకు అడ్డగా మారిందని బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ అన్నారు. నిజాంపేట్‌లోని వివిధసర్వే నెంబర్ నంబర్లు 191,82, 83, 84, 85, 87332, 334, 346,191, 348,186 233/26, 290, 293, 319 ప్రభుత్వ భూములు క్రమేనా కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. ఈ భూములలో అక్రమ నిర్మాణాలు, చిన్న చిన్న ప్లాట్లుగా చేసుకుని అమ్ముకుంటున్నారని విమర్శించారు. ఇలా అమ్ముకున్న ప్లాట్లను జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ భూములకు కోర్టు నుండి ఉత్తర్వులు పొందడం, పార్కు స్థలం, మార్కెట్ యార్డు స్థలంలో కబ్జా చేస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు సహకరించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనక స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహకారం ఉందన్నారు. దీంతోపాటు ప్రభుత్వ చెరువులు, కుంటలు, నాళాల ఆక్రమణ, పార్కు స్థలాలు, మార్కెట్ కు కేటాయించిన, భూములతో పాటుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కూడా ఇక్కడ ఉన్న అధికారులు కాపాడలేక పోతున్నారంటే ప్రభుత్వ భూముల రక్షణ ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. అక్రమ అనుమతులు, నిర్మాణం, నిజాంపేట్ లోని తురక చెరువు, పాపయ్య కుంట సుందరీకరణ, కబ్జాలపైన అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. కానీ పురోగతి లేని పరిస్థితి తురక చెరువు, పాపయ్య కుంట సుందరీకరణ గురించి హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులు అనుకూలంగా ఉన్నప్పటికీ ఇక్కడి అధికార యంత్రాంగం దానిని ముందుకు తీసుకోకపోవడం ఇక్కడ ఉన్న టౌన్ ప్లానింగ్, ఇంజనీర్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు. సర్వే నంబర్లు 346, 334, 83, 82, 87, 291, 293,186, 233/25, 26, 319, 191 లలోని ప్రభుత్వ భూమి ఎకరాలకు ఎకరాల ఆక్రమించుకొని, చిన్నచిన్న ప్లాట్లు చేసి వాటిలో షెడ్లను నిర్మించి వాటిని ప్రజలకు రూ. 15 నుంచి 30 లక్షల వరకు అమ్ముకుంటున్నారని అన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకోకపోవడమే కాకుండా అధికార పార్టీ నాయకులకు, అధికారులకు వాటాలు ఇవ్వడం వల్లనే ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వ భూముల కబ్జాను రెగ్యులరైజ్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ నెంబర్ 59 కల్పతరువుగా మారిందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారుల చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. పార్కు స్థలం కోసం ఫెన్సింగ్ వేసిన సర్వే నెంబర్ 83, మార్కెట్ యార్డు కోసం కేటాయించిన సర్వే నెంబర్ 87 లో మార్కెట్ యార్డు ఎందుకు నిర్మించడం లేదని ఆయన ప్రశ్నించారు. సర్వే నెంబర్ 325, 233 బై నెంబర్లతో తప్పుడు పత్రాలు సృష్టించి దర్జాగా వినియోగంలోకి తీసుకురావడమే కాకుండా నెలవారీగా అద్దెలు వసూళ్లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇక్కడ ఉన్న అధికారులు నిద్రమత్తులో ఊగిసలాడుతున్నారని ధ్వజమెత్తారు. సర్వేనెంబర్ 191 కబ్జాల గురించి హైడ్రాకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 186లో గతంలో ఆర్డీఓ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం హిందువులకు 3.2 ఎకరాల భూమిని కేటాయించాలని నిర్ణయించారని తెలిపారు. గత సంవత్సర కాలంగా



స్థానిక ఎమ్మార్వో, కలెక్టర్ కు పదుల సంఖ్యలో వినతి పత్రాలు సమర్పించినా స్థానిక ఎమ్మార్వో భూమి అందుబాటులో ఉన్నప్పటికీ హిందువులకి 1.2 ఎకరం మాత్రమే ప్రొసీడింగ్ ఇవ్వడం హిందువులను అవమానించడమేనని అన్నారు. 1.2 ఎకరాలు తీసుకుంటూనే మొత్తం 3.2 ఎకరం గురించి ప్రజల తరపున పోరాటం చేస్తుందన్నారు. లేని పక్షంలో ప్రభుత్వ భూముల అన్నింటిలోనూ రీ సర్వే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది అయితే ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని కోర్టు ద్వారా ఉత్తర్వులు చూపిస్తూ అక్రమ అనుమతులు పొందుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా రెవెన్యూ ,మున్సిపల్ అధికారులు, కొంత మంది నేతల సహాయ సహకారాలతో ప్రభుత్వ భూములు కబ్జా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లు తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిజాంపేట్ లోని ప్రభుత్వ భూములలో మినీ స్టేడియం, వంద పడకల ఆసుపత్రి, డిజిటల్ లైబ్రరీ, రైతు బజార్ వంటివి నిర్మించేందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ఏఎస్ రావునగర్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



**ఏఎస్ రావునగర్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఏఎస్ రావునగర్ లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గాంధీనగర్, శ్రీనివాస్ నగర్, లక్ష్మీపురం బృందావన్ కాలనీ, అరుల్ కాలనీ, అయోధ్య నగర్, త్యాగరాయ నగర్ రుక్మిణిపురి కాలనీలలో చెత్తాచెదారాన్ని తొలగించి వేశారు. మురికి కాలువలలో పూడిక తీశారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అంతట కొనసాగిస్తున్న వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా నాలుగవ విడత ప్రీ మానుసూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపైన వచ్చిన ఇసుక మేటలను, పేరుకు పోయిన చెత్తను తొలగించారు. గ్రీన్ వేస్ట్ తొలగించడం, వర్షానికి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జగన్, ఈఈ నాగేందర్ డిఈ బాలకృష్ణ, ఎఈ కీర్తి శ్రీ, టౌన్ ప్లానింగ్ డిసిపి కృష్ణమోహన్, యుసిడి సెక్షన్ డిపిఓ దామోదర్ రెడ్డి, ఎఎంహెచ్ఓ మధుసూదన్ రావు, సానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్,ఎంటమాలజీ ఏఈ రమేష్ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన

**చర్లపల్లి, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :ఆపరేషన్ ముస్కాన్–XI లో భాగంగా రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు ఆదేశానుసారం రాచకొండ మానవ అక్రమ నిరోధక విభాగం, కుషాయిగూడ డివిజన్ ముస్కాన్ టీం ఆధ్వర్యంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలోని టికెఐఆర్ కంపెనీలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదామనే నినాదంతో జరిగిన ఈ సదస్సులో ముస్కాన్ టీం మల్కాజిగిరి డివిజన్ సబ్ ఇన్ స్పెక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ చైల్డ్ లేబర్ అంటే పిల్లలు చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పని చేయడం, చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పిల్లలు చేసే ఏదైనా పని చైల్డ్ లేబర్ అవుతుందన్నారు. సాధారణంగా 14 లేదా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు పనిలో ఉంటే అది చైల్డ్ లేబర్ అవుతుందన్నారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకోవడం వారిచే పనులు చేయించడం వలన మానసిక, శారీరక రుగ్మతలకు లోనవుతారని అన్నారు. ఇది వారి ఆరోగ్యం, విద్య,వారి శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. వారి భద్రత, అభివృద్ధికి హాని కలుగుతుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే బాల కార్మిక వ్యవస్థను సమూలంగా కూకటి వేళ్ళతో పెకలించి బాలల హక్కులను కాపాడటం, వారి భవిష్యత్తును నిర్మించడం, వారి అభివృద్ధికి పూలబాట వేయగలమన్నారు. బాల కార్మిక వ్యవస్థ (నిషేధం, నియంత్రణ) చట్టం 1986 ప్రకారం, 14 ఏళ్లలోపు లేదా అంత కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రమాదకర వృత్తులలో నియమించడం ఖచ్చితంగా




నిషేధించబడిందన్నారు. బాలల భవిష్యత్తును కాపాడటమే సమాజ బాధ్యత అని అన్నారు. ఈ దిశగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం మొత్తం కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలెవ్వరూ కూడా శారీరక శ్రమకు గురయ్యే పనుల్లో పాల్గొనవద్దని సూచించారు. పిల్లలు పాఠశాలలో చదివే వయస్సులో శ్రమించడం వల్ల వారి ఆరోగ్యం, అభివృద్ధి, విద్యా అవకాశాలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు. ఇది వారికి మానసికంగా,శారీరకంగా నష్టాన్ని కలిగించగలదు.
దేశ భవిష్యత్తు అయిన బాలలను కార్మికులుగా మార్చడం అనేది నేరమే కాకుండా అనాగరిక చర్య అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలను పాఠశాలలకు పంపాలని, వారి హక్కులను కాపాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్, ఎన్జీవోలు సతీష్ , కాంతయ్య(ఆశ్రయ ఆర్గనైజేషన్), రాపర్తి రఘు(ఆశ్రిత ఆర్గనైజేషన్), ముస్కాన్ కుషాయిగూడ టీం హెచ్ సి శ్యామ్ కానిస్టేబుల్స్ డి. సతీష్, ఎల్లమ్మ, రజిత, జి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల వర్గీకరణ రోస్టర్ జీఓ 99 రద్దు చేయాలి

## - జాతీయ మాల మహానాడు మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం



**ఘట్కేసర్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :షెడ్యూల్ కులాల వర్గీకరణ రోస్టర్ జీఓ 99 రద్దు చేయాలని కోరుతూ జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘట్కేసర్ లోనే అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జీవో నెంబర్ 99కి వ్యతిరేకంగా సామాజిక విద్రోహ దినంగా పాటిస్తూ నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు, ఘట్కేసర్ పట్టణ అధ్యక్షుడు ఎజ్జల రఘు, మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి ఆధ్వర్యంలో ఘట్కేసర్ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఆగస్టు 1న ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేఖంగా మాల మహానాడు ఆధ్వర్యంలో సామాజిక విద్రోహ దినంగా ప్రకటించడం జరిగిందన్నారు. తక్షణమే జీఓ నెంబర్ 99 ఉప సంహరించుకొని, విద్యార్థుల భవిష్యత్తులకు తోడ్పడాలని వారు కోరారు. ఎస్ సి 3 కేటగిరి రోస్టర్ పాయింట్లు తగ్గించాలని ఏకపక్షంగా తీర్మానం చేసి మాలల ఉనికి లేకుండా చేసే కుట్రలను పునరాలోచించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో మాలల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల నర్సింగ్ రావు, పడిగం ప్రవీణ్, గడ్డం శ్రీనివాస్,మ్యాకల సునీల్ కుమార్, గుమ్మడి రాము, భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉత్తమమైన విద్యను అందించేందుకే గురుకులాల ఏర్పాటు

## - జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి






**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :ప్రభుత్వం విద్యా వ్యవస్థనుబలోపేతం చేసేందుకు గురుకులాలు ఏర్పాటు చేసి ఉత్తమమైన విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి తెలిపారు. శుక్రవారం శామీర్‌పేటలోని మహాత్మాగాంధీ జ్యోతి రావ్ పూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాల దశలనే విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇందులో ఎలాంటి అవరోధాలు వచ్చినా వాటినిఅదిగమించి అనుకున్న లక్ష్యాలను చేదించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థి దశలోవాస్తవికమైన అనుకూల దృక్పథం అలవర్చుకున్నట్లయితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుంటే విద్యార్థి దశలోనే వ్యక్తిత్వ వికాస అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.అనంతరం వనమహోత్సవంలో భాగంగపాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూమొక్కలు ఎంతగానో మానవాళికిఉపయోగపడుతు న్నాయని అన్నారు. గ్లోబల్ వా ర్మింగ్ నుండి మానవాలిని రక్షించుకోవాలంటేప్రతి ఒక్కరు మొక్కలు నాటి,వాటిని కాపాడు కోవల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని అన్నారు. దీని వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండాపర్యావరణాన్ని పరిరక్షించబ డుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజినీకాంత్, శామీర్ పేట తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, మున్సిపల్ ఇఇ కన్నేశ్వర్, శానిటరీ ఇన్ స్పెక్టర్ రూపా, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ భవాని నగర్ లో బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం

## - బస్తీ బాట కార్యక్రమంతో ప్రజా సమస్యల పరిష్కారం



**మల్లాపూర్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :బస్తీ బాట కార్యక్రమంతో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నేత నెమలి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా రెండేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న బాక్స్ డ్రైవ్ పనులను ప్రారంభించారు. నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలో ప్రధాన సమస్యగా




కాలనీ కమాన్ వద్దా రెండేళ్ల ముందు శంకుస్థాపన చేసిన బాక్స్ డ్రైన్ పనులు ఇంకా మొదలు కాకపోవడంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. త ద్వారా కాప్రా కార్య నిర్వాహక ఇంజనీర్ నాగేందర్ ను జూలై 16న కలిసి వినతి పత్రాన్ని అంద చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీంతో బాక్స్ డ్రైన్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ ఎలక్ట్రికల్ నాగరాజ్, భవాని నగర్ కాలనీ సలహాదారులు శ్రీమన్నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నాయకులు నెమలి సురేష్, సురేష్ గౌడ్, పైళ్ల శ్రీనివాస్, సురేష్, పవన్, రంజిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 3న ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ఆలయ యాత్ర

**కుషాయిగూడ, ఆగస్టు 01, (తెలంగాణ దిశ)** :
ఆర్టీసీ ఆధ్వర్యంలో ఈ నెల 3న ఆధ్యాత్మిక ఆలయ యాత్రకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు కుషాయిగూడ డిఎం మహేష్ కుమార్ తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలను దర్శించడం ఉన్నట్లు తెలిపారు పెద్దలకు రూ. 800, చిన్న పిల్లలకు 400 టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. సౌకర్యవంతమైన బస్సు ప్రయాణం, నీట్, సేఫ్ ఏర్పాట్లతో పాటు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించినట్లు తెలిపారు. టికెట్ బుకింగ్ కోసం : 96035 49388 నెంబర్ లో సంప్రదించవచ్చు.




# ఇసుక లారీ ఢీకొని వన్యప్రాణి మృతి





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 01, (తెలంగాణ దిశ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిఎస్ రామయ్య నగర్ రహదారిపై ఇసుక లారీ ఢీకొని అడవి జంతువైన నక్క మృతి చెందింది. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడి ఉన్న నక్క మృతదేహాన్ని పక్కకి తొలగించు అటవీ ప్రాంతంలో సుబ్బంపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ, పశు వైద్యుల నేతృత్వంలో పంచనామా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం చేశారు. అడవిలోనే ఆ యొక్క నక్క మృతదేహాన్ని ఖననం చేశారు.. వన్య ప్రాణుల పరిరక్షణను కాపాడే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని అటవీశాఖ అధికారులు కోరారు. అర్ధరాత్రి వేళలోని ఇసుక లారీలు అతివేగముగా తిరుగుతున్నాయని ఎదురగుట్టల సమీపంలోని వివిధ రకాలైన వన్యప్రాణులు రహదారిపై తిరుగుతున్నాయని ఇప్పటికైనా వాహనదారులు గమనించి నెమ్మదిగా వెళ్లి వన్యప్రాణులు ప్రమాదాలకు గురికాకుండా అటవీ శాఖ అధికారులు కోరారు.

# సంపాదకీయం

## చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం..!

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదింపులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం–బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు– ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు– ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు– దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది. దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతుఅంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసు కుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మి నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ) :**వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ , రెవెన్యూ, వైద్య,విద్యా శాఖ, ఇతరజిల్లా అధికారులతో ప్రభుత్వ భూములు పరిరక్షణ, వర్షాకాలం వల్ల సంభవించే వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు తమ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 15వ ఆర్థిక కమీషన్ ద్వారా కేటాయింబడిన నిధులను వినియోగించుకొని జిల్లాలో ఆరోగ్య కేంద్రాలను నిర్మాణాలు చేపట్టాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణ నిమిత్తం ఎప్పటి కప్పుడు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా క్రమం తప్పకుడా ఫీవర్ సర్వేలు నిర్వహించాలన్నారు. ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు సత్వరమే కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రైతులకు సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను పక్కదారి పట్టకుండా, కొరత లేకుండా అందించడానికి మండల స్థాయిలో అధికారులు ఫెర్టిలైజర్స్ షాపులను ప్రతి వారం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల నిల్వల స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించాలని తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద అర్హులై ఉండి, 60 సంవత్సరాల లోపు మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ. 20 వేల ఆర్థికసహాయం అందించాలని ఆదేశించారు. వనమహోత్సవం ద్వారా జిల్లాలో నిర్ధేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఇందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఉన్నదరఖాస్తులను క్షేత్రస్థాయిలో త్వరిత గతిని పరిశీలించి, నిర్ధేశించిన వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ–భారతి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వం జి ప్లస్ 3, 4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించేందుకు తగిన స్థలాలను గుర్తించి నివేదికలను సమర్పించాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ హరిప్రియ, ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్‌ప్రకాష్, తహాశీల్దార్లు,మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరలు పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బోనాల పండుగ





**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 01, (తెలంగాణ దిశ):**మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారి దేవాలయంలో బోనాల సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి కుటుంబ సమేతంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి సాంప్రదాయ రీతిలో బోనం సమర్పించారు.

వారితో పాటుఅదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి,రాధిక గుప్తా, జిల్లా అధికారులు,తొటి ఉద్యోగులు పోతురాజుల విన్యాసాలతో ఉరే గింపుగా సాగి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఎస్సి వెల్ఫేర్ అధికారి జి.వినోద్ కుమార్, టిజిఓ జిల్లా అధ్యక్షులుజి. వినోద్ కుమార్ ఆధ్వర్యం లో బోనాల వేడుకలను ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు, కార్యదర్శి ఎ.కురుమూర్తి, లా ఆఫీసర్ ఆర్.ఎస్. చంద్రవతి,డిఆర్‌డిఎ సాంబశివరావు, జెడ్పీ సిఇఓ కాంతమ్మ, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్మోహన్, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీలక్ష్మి, సివిల్ సప్లై అధికారి డిఎం సుగుణ బాయ్, వివిధ శాఖల జిల్లా అధికారలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తు చేయాలి



**నాగారం, ఆగస్టు 01, (తెలంగాణ దిశ) :**నాగారం మారుతి గార్డెన్ ప్రధాన రహదారిలో మంచినీటి పైప్ లైన్ లీకేజీని అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం జలమండల అధికారులను కోరారు. జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్, జె ఈ హరీష్ సంఘటన స్థలానికి చేరుకొని పైపులైన్ పరిస్థితిని పరిశీలించారు తక్షణమే మరమ్మత్తులు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీవాస్ రెడ్డి, మాదిరెడ్డి వెంకటరెడ్డి, ఘనపురం కొండల్ రెడ్డి, మొసలి శ్రీనివాస్ రెడ్డి, సకినాల ప్రశాంత్ నాయుడు, గున్నాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలగా మారుతున్న గిరిజన వర్సిటీ..!

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** అడవుల జిల్లా ఆదిలాబాద్ అంటేనే... ఆదివాసీలు. అలాంటి ఆదిలాబాద్‌కు గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ గతంలో పాలకులు ప్రకటన సైతం చేశారు. కానీ యూనివర్సిటీ ఏర్పాటు కల నేటికి నెరవేరకపోవడంతో, జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కల కలగానే మిగిలిపోనుందా అని జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్నత విద్యా సంస్థల స్థాపనకు అనువైన ప్రాంతాల అధ్యయనానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నియమించిన ప్రొఫెసర్ల కమిటీ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు అనువైన అవకాశాలు పూర్తి స్థాయిలో ఉన్నాయని దింతో జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన సంగతి తెలిసిందే. దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని పాత 10 జిల్లాల్లో యూని వర్సిటీ లేని ఏకైక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిలిచింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహజసిద్ధ ప్రకృతి వనరులకు, అడవులకు, భిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి. సింగరేణి బొగ్గు గనులు, సున్నపురాయి, కాగితపు పరిశ్రమ, మాంగనీస్ గను లు విస్తరించాయి. పెన్ గంగా, గోదావరి, ప్రాణహిత, పెద్దవాగు నదులున్నాయి. మూడు కాలాల్లో నమోదయ్యే భిన్నమైన వాతావరణ స్థితిగతులు పరిశోధనలకు నెలవు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కల్గిన చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు ఉన్నత చదువుల కోసం అష్టకష్టాల నడుమ ఉమ్మడి జిల్లాను దాటి వేరే జిల్లాలకు వెళ్తున్నారు. మరికొంత మంది ఆర్థికభారం, దూరభారం వల్ల మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాలలో అంబేద్కర్ విశ్వవిద్యాల యం అధ్యయన కేంద్రాలు, దూర విద్యాకేంద్రాల ద్వారా పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయే తప్పితే పూర్తి స్థాయి పీజీ కోర్సుల కళాశాలలు లేకపోవడం ఉన్నత చదువుకు ప్రతికూలంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యా లయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉన్నత చదువులకే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, సుమారు మూడు లక్షల యాభై వేలకు పైగా గిరిజనులు ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా మహారాష్ట్ర, ఛత్తీషుగఢ్‌లతో సరిహద్దును పంచుకోవడం, జిల్లా గుండా జాతీయ రహదారి 44 తో పాటు ఇతర రహదారులు వెళ్లడం, దక్షిణ మధ్య రైల్వే లైన్ జిల్లా నుండి వెళ్లడం, యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూములు ఉన్నప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాలో ఏర్పాటు చేయించడంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సంవత్సరం నవంబర్ 17న జీవో 797 ను విడుదల చేసింది. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 2011 ఆగస్టు 27న జీవో 783 ని జారీ చేసింది. దీంతో జిల్లా, ఐటీడీఏ అధికార యంత్రాంగం ఉట్నూర్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గుర్తించింది. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు కావాల్సిన యూనివర్సిటీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ములుగు జిల్లాకు తరలించుకుపోయారు. ఉట్నూర్ లో ఏర్పాటు కావా ల్సిన గిరిజన విశ్వవిద్యాలయంను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగానే ములుగు జిల్లాకు తరలిపోయిందని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకై పాలకులపై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి చేయలేకపోవడంతోనే జిల్లా నుండి గిరిజన యూ నివర్సిటీ తరలిపోయిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన యూనివర్సిటీ ఏర్పా టు కోసం ఉద్యమాలు చేసామని ఈ ప్రాంత ఆదివాసీ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్యామ్ పిట్రోడా నేతృత్వంలోని నాలెడ్జ్ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయలు ఏర్పాటు చేయాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణాన్ని ఎంపిక చేశారు.

దీనికి కారణం అప్పటికే కాకతీయ యూనివర్సిటీ కి అనుబంధంగా పీజీ కళాశాల భవనం ఉండటం, సుమారు 25 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ భవనంలో వసతులు, సౌకర్యాలకు కొదవలేకపోవడం సమీపంలో మరింత ప్రభుత్వ స్థలం ఉండటం వలన యూనివర్సిటీని ఏర్పాటు చేయవచ్చని భావించి మొదటి విడతగా 55 కోట్లు నిధులను కేటాయించారు. అప్పటి ప్రభుత్వ సిఫార్సుతో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి పేరుతో సరస్వతి విశ్వవిద్యాల యం అని పేరును సైతం ప్రకటించారు. కానీ ఆ సమయంలో రాష్ట్ర విభజన జరగడంతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన అర్ధాంతరంగా నిలిచిపోయింది. సుమారు రెండు దశాబ్దాల పాటు నిర్మల్ కేంద్రంగా నడిచిన కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ప్రభుత్వ పీజీ కాలేజీ సైతం ప్రస్తుతం మూతపడింది.

# భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా సామూహిక కుంకుమార్చన



**నాగారం, ఆగస్టు 01, (తెలంగాణ దిశ) :**నాగారం మున్సిపల్ వెస్ట్ గాంధీనగర్ కాలనీ లోని శ్రీ సిద్ధి వినాయక మందిరంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీలోని మహిళలు ఈ కుంకుమార్చనలో పాల్గొంఆ అమ్మవారి ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మరొక జాతీయ రహదారికి మహర్ధశ

**కర్నూలు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల వెంబడి ఉన్న గ్రామాలు, పట్టణాల రోడ్ల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు.. గతంలో జాతీయ రహదారుల వెంబడి బైపాస్ రోడ్లు వేశారు.. అయితే వాటిని పట్టించుకోలేదు. తాజాగా కేంద్రం నిధులు ఇస్తుండటంతో అధికారులు వాటి అభివృద్ధికి ప్రణాళికలు వేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న జాతీయ రహదారుల అనుసంధాన రోడ్లను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నంద్యాల–చిత్తూరు (నేషనల్ హైవే–40), కర్నూలు–గుంటూరు (340సీ), సోమయాజులపల్లె–డోన్ (340బీ), నేషనల్ హైవే 167, నేషనల్ హైవే–44, చెన్నై–సూరత్ 150సీ జాతీయ రహదారుల వెంబడి బైపాస్ రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ రోడ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించడంతో అధికారులు అంచనాలు రూపొందించారు.

# పుణ్యక్షేత్రాల్లో పాపకూపాలు..!

## అసాంఘిక కార్యకలాపాలకు

# ఈ లాడ్జిలే అడ్డానా..?






**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 01,(తెలంగాణ దిశ) :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల పుణ్యక్షేత్ర పట్టణంలో పాప కూపాలు రాజ్యమేలుతున్నాయి. భక్తుల ముసుగులో వచ్చి రామాలయం పరిసర ప్రాంతంలో ఉన్న లాడ్జిలలో గదులను అద్దెకి తీసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యభిచారం గుట్టుగా సాగుతుంది. నిత్యం భక్తులతో రద్దీగా ఉండటంతో పోలీసుల లాడ్జిల నిర్వహణపై తనిఖీలు, పర్యవేక్షణ చేయకపోవడంతో పెట్రేగిపోతున్న వ్యభిచారముట గుట్టు, ప్రేమికులు ఏకాంతంగా కలవడానికి మురికి కూపాలుగా ఈ లాడ్జి గదిలే వీరికి సుఖాన్ని ఇస్తున్నాయి.

స్మోకింగ్ డ్రింకింగ్ చేయకూడదు, అనుమానుతులపై పోలీసులకు సమాచారం ఇవ్వగలరని బోర్డులు పెట్టారే గాని పోలీసుల నిరంతర మెగా లాడ్జిలపై లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాల గబ్బు కొడుతున్నాయి. ఇటీవల మూడు నెలల క్రితం రామాలయం రోడ్ లోని ఒక ప్రైవేట్ లాడ్జిలో భద్రాచలానికి చెందిన ఒక యువకుడు గదిని అద్దెకి తీసుకొని తన ప్రేమికురాలితో ఏకాంతంగా గడిపిన అనంతరం వెళ్లిపోగా సదరు వ్యక్తికి కాల్ చేసి నువ్వు నీ ప్రియురాలితో గడిపిన ఫోటోలు వీడియోలు ఉన్నాయని డబ్బులు ఇస్తే సరే సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తామని బెదిరించడంతో ఆ ప్రేమికుడు దప దఫాలుగా రూ.60 వేలను సదరు వ్యక్తికి ముట్ట చెప్పినట్లు పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో రంగంలోకి దిగిన భద్రాచలం పోలీసులు ఆ ప్రైవేట్ లాడ్జిని పరిశీలించి ఏకాంతంగా గడిపిన రూమ్ నెంబర్ 206 గదిలో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఇట్టి ఘటనను సీరియస్ గా తీసుకున్న పోలీసులు లాడ్జి సిబ్బందిని అదుపులోకి తీసుకొని ప్రేమికులు ఏకాంతంగా గడిపిన సన్నివేశాన్ని చిత్రీకరించింది ఎవరు,తదుపరి బ్లాక్మెయిల్ చేసి మరిడబ్బులు వసూలు చేసింది ఎవరు అనేది పోలీసులు విచారణ చేపట్టారు.

## నాకు ఎటువంటి సంబంధం లేదు




జరిగిన సంఘటనపై లాడ్జి నిర్వాహకుడు పగడాల వెంకటరామిరెడ్డిని వివరణ కోరగా ఇట్టి లాడ్జిని నేను లీజుకు తీసుకుని నడుపుతున్నానని తెలిపారు. జరిగిన ఘటన ఇప్పుడే పోలీసులు తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అనారోగ్య కారణాల వల్ల తాను ఆస్పత్రికే పరిమితమయ్యానని అన్నారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అలా చేసి బ్లాక్ మెయిల్ చేసినట్లయితే పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సదరు ప్రేమికుడే అమ్మాయితో కావాలని సెల్ఫీ ఫొటోస్ తీసుకొని తిరిగి లాడ్జి నిర్వాహకులను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేసే ఘటనలు ఉన్నాయని ఇరువురుపై పోలీసులు లోతుగా విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్పోర్ట్స్ కాంక్లేవ్ కు సర్వం సిద్ధం

## అధికారికంగా తెలంగాణ క్రీడా విధానం ప్రకటన

### హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి పలువురు క్రీడా సెలబ్రిటీలు

## పలు క్రీడా సంస్థలతో ఎంవోయూలు





**హైదరాబాద్, ఆగస్టు 01, (తెలంగాణ దిశ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ హెచ్ ఐసిసి నోవాటెల్ లో శనివారం నిర్వహించతలపెట్టిన స్పోర్ట్స్ కాంక్లేవ్ కు సర్వం సిద్ధమైంది. తెలంగాణ క్రీడా విధానం 2025ను యావత్ క్రీడా సమాజానికి విస్తృత స్థాయిలో పరిచయం చేసేందుకు క్రీడా విధానం అమలులో అందరి భాగస్వామ్యం పెంచేందుకు ఉద్దేశించిన ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ కు కావలసిన ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రఖ్యాత క్రీడా విశ్లేషకులు చారు శర్మ, భారత క్రికెట్ మాజీ ఒలంపియన్లు పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, అంజు జార్జ్ వివిధ క్రీడా ఫెడరేషన్ల ప్రతినిధులు క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రముఖ క్రీడా జర్నలిస్టులు విశ్వనాథన్, సభ నాయక్ తోపాటు మరి కొంత మంది సీనియర్ క్రీడా జర్నలిస్టులు తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. ఈ విధానం ప్రధానంగా పటిష్టమైన క్రీడా పరిపాలన, దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి, కెరియర్, ఉపాధి మార్గాల రూపకల్పన, క్రీడా మౌలిక సదుపాయాల కల్పన, సమగ్ర క్రీడా వాతావరణ కల్పన వంటి అంశాలపై దృష్టి సారించనుంది. గత ఏడాది కాలం నుండి సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఒక సమగ్రమైన పటిష్టమైన క్రీడా విధానం తీసుకురావాలన్న సంకల్పంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎంతో కృషి చేసింది. ఎఫ్ఐఎఫ్ఎ వంటి గ్లోబల్ క్రీడా సంస్థలతో పాటు ప్రముఖ కార్పొరేట్లు, క్రీడా నిపుణులతో రాష్ట్రం ఎంవోయూస్ చేసుకుంటోంది

**ఇది ఆరంభం మాత్రమే:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. రేపటి కార్యక్రమాలకు జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలునిర్వహించే సత్తా ఉందని అనేక సార్లు నిరూపించబడిందని క్రీడా శాఖ అధికారుల శ్రమ, రాష్ట్ర ప్రభుత్వ సహకారం సీఎం రేవంత్ రెడ్డి పట్టుదల కలసి తెలంగాణ నూతన క్రీడా విధానం 2025 రూపు దిద్దుకుందని ప్రకటించిన క్రీడా విధానం మెరుగ్గా అమలు పరచడానికి, దీనిని జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి వివిధ క్రీడా కార్యక్రమాలలో అందరినీ భాగస్వామ్యం చేయడానికి జాతీయస్థాయిలో మద్దతు కూడగట్టడానికి ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ ముఖ్య ఉద్దేశమని శివసేన రెడ్డి అన్నారు.

# కాలం కాటేసింది.. బ్రతుకు తెరువు చూపించండి..



## ఆదివాసీ మహిళ వేదుకోలు !

**మణుగూరు,తెలంగాణ దిశ :** కాలం కాటేసింది బ్రతుకుతెరువు చూపించండి అంటూ రేగలుగండి చెందిన ఆదివాసి మహిళ కుంజా దేవి నాడు సింగరేణి మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాస చారి కి వినపత్రం అందజేసింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త కుంజా జగన్(40)పివి కాలనీ కూనవరం సింగరేణి లో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసేవాడని పారిశుద్ధ్య పనులు ముగించుకొని ఇంటికి వచ్చి పోడు వ్యవసాయ నిమిత్తం చేలోకి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఆకస్మికంగా మబ్బులు కమ్ముకొని ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమై అదే సమయంలో తన భర్తపై పిడుగు పడి అక్కడికక్కడే చనిపోయాడని ఆమె విలపించింది. భర్త చనిపోవడంతో తమ నలుగురు పిల్లలు తను అనాథలైపోయామని సింగరేణి అధికారుల వద్ద కన్నీరు పెట్టుకుంది. మానవతా దృక్పథంతో సింగరేణి యాజమాన్యం స్పందించి ఇంతకాలం తమ కుటుంబానికి అన్నం పెట్టిన భర్త చేసిన పారిశుద్ధ్య కాంటాక్ట్ కార్మికుని పని తమకు ఇప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలి అని ఆమె కోరింది. అదే విధంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఖాతా దారుడైన తన భర్తకు ప్రమాద బీమా పథకం వర్తించే విధంగా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని ఆమె ఆ వినతి పత్రంలో అధికారులను కోరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుడు రేగుల గండి గ్రామస్తుడు కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలి

**విద్యార్థులకు బ్యాగ్స్,పుస్తకాలు,ఆట వస్తువులు పంపిణీ**
**ఆధార్ స్వచ్ఛంద సంస్థ అభినందనీయం**
**కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు**




**భద్రాద్రికొత్తగూడెం,తెలంగాణ దిశ:** విద్యార్థుల భవిష్యత్తుకఉపాధ్యా యులు ఉజ్వల భవిష్యత్తు అందించాలని కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు అన్నారు. 'ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని గొల్లగూడెం,కొత్తగూడెం ప్రభు త్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి విఎన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవిజ్ఞాన ఉపాధ్యాయులు అభ్యసించడం వలన విద్యార్థులు ప్రతి రంగంలో ముందుంటున్నారు. విద్యార్థులు మంచి మార్గంలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

# విద్యతో పాటు క్రీడాలోనూ రాణించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలోని చిట్యాల మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 10 వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణ ను స్వయంగా ఫోటో తీసుకున్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌భోజనం బావుంది... స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది.. ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్

**భూపాలపల్లి,తెలంగాణ దిశ :** జిల్లాలోని భూపాల పల్లి, కాటారం, మహాముత్తారం,మహదేవపూర్ మండలాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ప్రారంభం అయింది. ఎంపిడీవోలు, ఎస్బిఎం కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్. భూపాలపల్లి, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమం నిర్వహించారు.

## కేడీసీసీ బ్యాంక్ డిఈ శ్రీనివాస్ ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని,తెలంగాణ దిశ :** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ కు నూతనంగా బదిలీ, పదోన్నతిపై వచ్చిన డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్(డిఈ) సందెబోయిన శ్రీనివాస్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మొట్టమొ దటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మంథని కి విచ్చేసిన డిఈ శ్రీనివాస్ కు కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపినారు.



# పుట్టపాక నేతమ్మ అవార్డు కొట్టింది

పుట్టింట వంటబట్టించుకున్న కళ అత్తారింట కొత్త సొబగులు అద్దుకుంది. భర్త కష్టానికి తన సృజనాత్మకతను జోడిస్తూ అనుబంధాల మగ్గంపై బాధ్యతల వస్త్రం నేసిందామె. పడుగు, పేక కుదిరితే చాలదు.. తమ ఉత్పత్తులు ఎన్నో కళల కలనేత అనిపించుకోవాలంటే రంగులు, హంగులు అన్నీ ఉండాలనుకుంది. ఆ దిశగా భర్తకు చేదోడువాదోడుగా నిలిచి.. వస్త్ర వ్యాపారంలో నిలదొక్కుకుంది. ఇప్పుడు జాతీయ స్థాయి చేనేత పురస్కారానికి ఎంపికైంది నల్లగొండ జిల్లాకు చెందిన గజం నర్మద. పట్టుదలతో పట్టువస్త్రాల నేతలో తమకంటూ ప్రత్యేకత చాటుకున్న నర్మద విజయ ప్రస్థానమిది..

ఎంత సృజనాత్మకత ఉన్నా.. మరెంత కష్టపడే గుణం ఉన్నా.. నేతన్న బతుకులు భారంగానే సాగిపోతుంటాయి. అలాంటి చేనేత కుటుంబంలోనే పుట్టింది నర్మద. నల్లగొండ జిల్లా కనగల్ మండలం శాబ్దుల్లాపురం ఆమె సొంతూరు. తాత, తండ్రి చేనేత వృత్తిలోనే కొనసాగారు. మగ్గం ఆటనే లాలి పాటగా వింటూ పెరిగింది నర్మద. అమ్మతో కలిసి రాట్నంతో పాటు చిటికీలు తిప్పడం ఆమెకు ఆటవిడుపుగా ఉండేది. సరదాగా చేసిన పనితో ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇంటర్‌లో ఉండగానే నర్మదకు పెండ్లి సంబంధాలు చూశారు. చేనేత వస్త్రాల ఉత్పత్తిలో పట్టున్న పుట్టపాకకు చెందిన గజం నరేందర్‌తో ఆమెకు వివాహమైంది.

**అలా హైదరాబాద్‌కు..:** భర్త కుటుంబానికి చేనేతే జీవనాధారం. వారిది మరో శైలి. సొంతంగా తయారు చేసుకున్న డిజైన్లను మగ్గం మీద నేసేవారు వాళ్లు. వాటిని పోచంపల్లి, హైదరాబాద్‌కు తీసుకెళ్లి విక్రయించేవారు. కలర్ కాంబినేషన్లు, డిజైనింగ్‌పై ఆసక్తి ఉన్న నర్మదకు మంచి వేదిక దొరికినట్టయింది. భర్త పనిలో తానూ భాగమైంది. మార్కెటింగ్‌లో మరింత రాణించాలనే ఉద్దేశంతో 2001లో నర్మద, నరేందర్ దంపతులు తమ మకాం హైదరాబాద్‌కు మార్చారు. తాము నేసిన డిజైనింగ్ పట్టు చీరలను ఇక్కడి పెద్ద పెద్ద షోరూమ్స్‌లో విక్రయించడానికి ప్రయత్నించారు. మొదట్లో పెద్దగా స్పందన వచ్చేది కాదు. అయినా విశ్రమించలేదు. మరింత నాణ్యతతో కూడిన వినూత్నమైన చీరల ఉత్పత్తి ప్రారంభించారు. మెల్లగా డిమాండ్ పెరగసాగింది. చందనా బ్రదర్స్, బొమ్మన బ్రదర్స్, కళాంజలి లాంటి షోరూమ్స్ నుంచి వీరికి ఆర్డర్లు రావడం మొదలైంది.

**ప్రధాన నగరాలకు ఎగుమతి:** వ్యాపారం కాస్త కుదురుగా సాగుతుండటంతో 2013లో నరేందర్ హ్యాండ్లూమ్స్ పేరుతో ఫర్మ్ రిజిస్టర్ చేశారు. రూ.లక్షతో బిజినెస్ మొదలుపెట్టారు. డిజైన్లు, కలర్ కాంబినేషన్ల ఎంపికలో నర్మద కీలకంగా వ్యవహరించేది. ఆమె ఆసక్తిని గమనించిన నరేందర్ ఈ ఫర్మ్ ప్రొప్రైటర్ బాధ్యతలు భార్యకే అప్పగించాడు. ఏ డిజైన్ కావాలి, ఏ రంగుల్లో కావాలో చెప్పి కార్మికులతో చీరలు నేయించేది ఆమె. మారుతున్న కాలానికి అనుగుణంగా, కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా నయా డిజైన్లు సృష్టించేది. అదే సమయంలో క్వాలిటీలో రాజీపడకుండా ప్రయత్నాలు కొనసాగించేది. పట్టుచీరలతోపాటు ఇక్కత్ డిజైన్‌లో పట్టు దుపట్టాలు, ఫ్యాబ్రిక్, పటోలా, డ్రెస్ మెటీరియల్స్ ఉత్పత్తి కూడా ప్రారంభించి అందులోనూ సక్సెస్ అయ్యారు. మొదట్లో హైదరాబాద్‌లోని షోరూమ్‌లకు మాత్రమే పరిమితమైన వీరి ఉత్పత్తులు తర్వాత దేశవ్యాప్తంగా 15 నగరాలకు ఎగుమతి జరిగే స్థాయికి చేరుకున్నాయి. ఢిల్లీలోని గ్రీన్‌వెస్ట్ షోరూమ్, ముంబయిలోని రూప్ కళాశారీస్, కోల్‌కతాలోని ప్రముఖ వస్త్ర దుకాణాలకూ నరేంద్ర హ్యాండ్లూమ్స్ వస్త్రాలు సప్లయ్ అవుతున్నాయి.

**300 కుటుంబాలకు బాసట:** మొదట్లో తమ సొంత మగ్గంపైనే వస్త్రాలు నేసేవారు. వ్యాపారం పెరిగేకొద్దీ ఇతర నేతన్నలకూ ఉపాధి కల్పించడం మొదలుపెట్టారు. ఇలా పది, ఇరవై, యాభై, వంద మగ్గాలపై వస్త్రాలు నేయించుకుంటూ ముందుకువెళ్లారు. ఇప్పుడు నరేందర్ ఫర్మ్ కోసం ఏకంగా 300 మగ్గాలు నిరంతరం పని చేస్తున్నాయి. అలా మూడు వందల కుటుంబాలకు ఉపాధి దొరికినట్టయింది. పుట్టపాకతోపాటు గట్టుప్పల్, తేరట్ పల్లి, చండూరు, నారాయణపురం, మునుగోడు తదితర గ్రామాల్లోని నేతన్నలు వీరి పనిలో పాలుపంచుకుంటున్నారు. ముడిసరుకు ఫర్మ్ ద్వారా అందజేస్తారు. ఇలా ఉత్పత్తి అయిన వస్త్రాలను నరేందర్ హ్యాండ్లూమ్స్ ద్వారా విక్రయిస్తారు. తమ వ్యాపారం విస్తరించడం ద్వారా 300 కుటుంబాలకు ఉపాధి దొరకడం ఆనందంగా ఉందంటున్నది నర్మద. రూ.10వేల నుంచి రూ.50వేల విలువైన పట్టుచీరలు వీళ్లు రూపొందిస్తున్నారు. ఏటికేడూ విక్రయాలు పెంచుతూ 2023 నాటికి రూ.6 కోట్ల టర్నోవర్ చేరుకున్నారు. మరుసటి ఏడాదికే రూ.8 కోట్ల టర్నోవర్ సాధించారు. ఈ క్రమంలో తమ కృషిని తెలియజేస్తూ జాతీయ చేనేత అవార్డుకు దరఖాస్తు చేసుకోగా.. ఆ పురస్కారానికి నర్మద ఎంపికైంది. ఆగస్టు 7న రాష్ట్రపతి చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారం అందుకోనున్నది. పట్టుదలతో ఒక్కో మెట్టు ఎక్కి.. నమ్ముకున్న కళకు తన సృజనతో వన్నె తెచ్చిన నర్మదను మనమూ అభినందిద్దాం!!

**బాధ్యత పెంచే అవార్డు:** నాకు కలర్స్, మ్యాచింగ్, మార్కెట్ ట్రెండ్స్‌పై ఆసక్తి ఎక్కువగా ఉండేది. నా ఎంపికపై మా ఆయనకు ఎంతో నమ్మకం ఉండేది. అదే నేను ఈ వ్యాపారంలోకి రావడానికి కారణమైంది. హైదరాబాద్‌కు వచ్చిన కొత్తలో చిన్నస్టోర్ పెట్టి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కానీ, నాకు, మా ఆయనకు పట్టుదల ఎక్కువ. ప్రముఖ షోరూమ్స్‌ను సంప్రదించి కొత్త డిజైన్లు రూపొందించాం. నిదానంగా నిలదొక్కుకున్నాం. కరోనా సమయంలో స్టాక్ పేరుకుపోయి చాలా ఇబ్బందులు పడ్డాం. ఈ సమయంలోనే దేశంలోని ఇతర నగరాలపై దృష్టి పెట్టి సక్సెస్ అయ్యాం. ఇప్పుడు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనుండటం చాలా సంతోషంగా అనిపిస్తున్నది. ఈ అవార్డుతో మా బాధ్యత మరింత పెరుగుతుంది. మా వ్యాపారంతోపాటు చేనేత వృత్తి పెంపుదలకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం. మరింతమంది కార్మికులకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం.



# ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయి.. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు. రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు– ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు–న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్‌లైసెన్స్‌లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్‌లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్‌శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండింతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్‌లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు.

# మేక్ ఇన్ ఇండియాకు తూట్లు..!



- ట్రంప్ అధిక టారిఫ్‌లు, దిగుమతుల ఎఫెక్ట్
- ఆటో, ఫార్మా, స్టీల్ రంగాలపై ఒత్తిడి
- నేటితో ముగియనున్న వాణిజ్య చర్చలు

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియాకు అమెరికా తూట్లు పొడిచే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే దేశంలో మందగమనాన్ని ఎదుర్కొంటున్న తయారీ రంగం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలతో మరింత ఒత్తిడిని ఎదుర్కొనే సంకేతాలు కనబడుతున్నాయి. అమెరికా–భారత్ మధ్య జరుగుతున్న నాలుగు రోజుల వాణిజ్య చర్చలు నాటితో ముగియనున్నాయి. ఆగస్టు 1 గడువు ముందు తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకునే దిశగా చర్చలు వేగంగా సాగుతున్నాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పాడి రంగం, స్టీల్, అల్యూమినియం, ఆటోమొబైల్ రంగాలు ఈ చర్చలలో కీలక అంశాలుగా ఉన్నాయి. ఈ చర్చల వివరాలను ఇరు దేశాలు చాలా రహస్యంగా ఉంచుతున్నాయి. భారత అధికారులు ఎలాంటి అంశాలను బయట పెట్టడం లేదు. ఈ సంప్రదింపుల్లో అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గితే ముఖ్యంగా స్టీల్, ఫార్మా, ఆటో పరిశ్రమ రంగాలు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యుఎస్‌లో పూర్తిగా తయారయిన విద్యుత్ వాహనాలు భారత్‌కు భారీగా దిగుమతి కానున్నాయి. దీంతో ఇక్కడి వాహన పరిశ్రమ గడ్డుకాలాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఫార్మా రంగంపై యుఎస్ అధిక టారిఫ్‌లు విధిస్తే ఎగుమతులు తగ్గనున్నాయి. మరోవైపు స్టీల్ రంగంలో 50 శాతం టారిఫ్‌లు ఎగుమతులను దెబ్బతీయనున్నాయి. దీంతో భారత్‌లోని ఈ పరిశ్రమల్లో తయారీ తగ్గనుంది. స్టీల్ ఉత్పత్తులపై అధిక టారిఫ్‌ల వల్ల 2024–25లో ఆ రంగం ఎగుమతులు 2.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఈ టారిఫ్‌లను 20 శాతం కంటే తక్కువకు తగ్గించాలని భారత్ కోరుతోంది. మరోవైపు తనకు ఆకర్షణీయమైన ఒప్పందం కోసం అమెరికా అన్ని ఒత్తిడిలను చేస్తోందని సమాచారం.

వాహనాలపై సుంకాల తగ్గింపునకు డిమాండ్..: అమెరికా తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) కంపెనీలైన టెస్లా, ఫోర్డ్‌కోసం భారత మార్కెట్‌లో సులభమైన ప్రవేశం కోరుతోంది. ప్రస్తుతం వీటిపై ఉన్న 70–100 శాతం దిగుమతి సుంకాలను తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. అదనంగా బ్యాటరీలు, సెమీకండక్టర్ తదితర ఆటో కాంపోనెంట్‌లపై 15–30 శాతం సుంకాలను తగ్గించాలని అడుగుతోంది. తక్కువ సుంకాలను విధిస్తే రెడీమేడ్ కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యుఎస్ భావిస్తోంది. ఇందుకు టెస్లా కార్ల దిగుమతినే ముఖ్య ఉదాహరణ. కాగా.. భారత్ ఇక్కడి వాహనాల కంపెనీలకు మద్దతుగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉత్పత్తిని పెంచేలా ప్రోత్సాహాలను ఇస్తుంది. ఒక వేళ అమెరికా కంపెనీలకు సులభ మార్కెట్‌ను అనుమతిస్తే.. ఇక్కడి వాహన పరిశ్రమలు ఆర్థిక ఒత్తిడిలోకి జారుకునే ప్రమాదం ఉంది.

సవాళ్లు..: అమెరికా భారత ఉత్పత్తులపై టారిఫ్‌లను పెంచితే ఎగుమతులు పడిపోతాయి. మరోవైపు యుఎస్ వాహనాలపై భారత్ సుంకాలు తగ్గిస్తే ఇక్కడి కంపెనీలు పోటీని తట్టుకోలేవు.

ఈ రెండు అంశాల పర్యవసానం ఇక్కడి తయారీ రంగం క్షీణిస్తుంది. ఫలితంగా మేక్ ఇన్ ఇండియా లక్ష్యం నీరుగారుతుంది. దీంతో ఉపాధి కల్పన దెబ్బతింటుంది. అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ సైకిల్ సంక్షోభంలోకి నెట్టబడే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఖమ్మం ఆస్పత్రిలో దొంగలు పడ్డారు..?

**ఖమ్మం,తెలంగాణ దిశ :** ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ఐసీయూ వెంటిలేటర్లు మాయమయ్యాయి. కరోనా సమయంలో రూ.22 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ వెంటిలేటర్లు కనబడకుండా పోవడంతో ఆసుపత్రి సిబ్బందిలో కలకలం రేగింది. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఆసుపత్రిలోని వ్యక్తుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. దీనితో పాటు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయమయ్యాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కాదేదీ కవితకు అనర్హం అన్నట్లు.. కొందరు దొంగలు తమ చేతివాటానికి కూడా ఎలాంటి హద్దులు లేవని ఫిక్సవుతారు. ఇళ్లు, బళ్లు, బ్యాంకులు, ఆలయాలు మాత్రమే కాక ఆఖరికి ఆస్పత్రులను కూడా వదలడం లేదు. తాజాగా ఖమ్మంలో ఇదే సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో దొంగలు పడ్డారు. ఏకంగా 22 లక్షల రూపాయల విలువైన సొత్తు దోచుకెళ్లారు. అయితే ఇది జరిగటి సుమారు రెండు నెలల పైనే అవుతోంది. కానీ ఇప్పుడు బయట పడింది. మరీ ఇంతకు వారు చోరీ చేసిందేంటంటే.. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగలు పడ్డారు. కరోనా సమయంలో లక్షల రూపాయలు పెట్టి కొన్న రెండు వెంటిలేటర్లు మాయమయ్యాయి. ఐసీయూ, కార్డియాక్ ఐసీయూ వింగ్‌లో ఉండాల్సిన వెంటిలేటర్లు చోరీకి గురైనట్లు తెలిసింది. ఇది ఆసుపత్రిలోని వ్యక్తుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. మెషీన్లు పోయినట్లు తెలియడంతో అధికారులు విచారణ మొదలుపెట్టారు. రూ.22 లక్షల విలువైన వెంటిలేటర్లు కనిపించకుండా పోవడం కలకలం రేపుతోంది.కరోనా వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం రూ.22 లక్షలు నిధులు విడుదల చేసింది. ఆ డబ్బుతో రెండు వెంటిలేటర్లను కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ యాపిల్ మెడికల్ సిస్టమ్స్ అనే కంపెనీ వీటిని సరఫరా చేసింది. రూల్ ప్రకారం మెషీన్ల సర్వీసింగ్, మెయింటెనెన్స్ కూడా ఆ కంపెనీనే చూసుకోవాలి. ఈ సంవత్సరం మే నెలలో సర్వీసింగ్ కోసం కంపెనీ వాళ్లు వచ్చారు. అప్పుడు రెండు మెషీన్లు కనిపించలేదు. వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ గత నెల అనగా జూన్ 19న డీసీహెచ్ఎస్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బుధవారం తెలిసింది.ఈ రెండు వెంటిలేటర్లు ఎక్కడికి వెళ్లాయి.. వాటిని ఎప్పుడు, ఎవరు, ఎలా తీసుకెళ్లారు.. కంపెనీ వాళ్లు వచ్చి చెప్పే వరకు సిబ్బంది ఏం చేస్తున్నారు అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకముందు ఈ ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండేది. కాలేజీ వచ్చిన తర్వాత ఆసుపత్రిని డీఎంఈ పరిధిలోకి మార్చారు. ఈ మార్పు జరిగిన సమయంలోనే రెండు వెంటిలేటర్లు కనిపించకుండా పోయాయని గుర్తించారు. వెంటిలేటర్లు మాయం కావడానికి కారణమైన వారి గురించి విచారిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారించి వెంటిలేటర్లు తీసుకెళ్లిన వారిని పట్టుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.వెంటిలేటర్లతో పాటుగా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయమయ్యాయా అనే అనుమానాలు వస్తున్నాయి. కరోనా సమయంలో చాలా స్వచ్ఛంద సంస్థలు, అమెరికాకు చెందిన తానా, నాటా వంటి సంస్థల వాళ్లు ఖమ్మం ఆసుపత్రికి చాలా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు ఇచ్చారు. ఒక సంస్థ రూ.2 కోట్ల విలువైన 250 మెషీన్లు ఇచ్చింది. వాటిని ఆసుపత్రిలో, ఇంటి దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న పేషెంట్లకు కూడా ఇచ్చారు. ఖమ్మం ఆసుపత్రిలో 500కు పైగా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు ఉండాలి. కానీ చాలా వరకు కనిపించకుండా పోయాయని అంటున్నారు. కొన్నింటిని ఇళ్లల్లో వాడుకున్న పేషెంట్లు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. కొన్నింటిని జిల్లాలోని పీహెచ్‌సీలకు పంపామని అధికారులు చెబుతున్నారు. వెంటిలేటర్లు పోవడంతో ఇప్పుడీ విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు

# ఆన్లైన్ మోసాలకు గురికాకండి

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** అత్యాశకు పోయి ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని షీ టీమ్ ఎస్ఐ లావణ్య అన్నారు. రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో అంతర్గాన్ లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.

అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతేసైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకుఏదైనా ప్రమాద ంఉన్నట్లయి తే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ హెడ్ మాస్టర్ ఏకంబరం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కౌలు రైతులపై వివక్ష

## హక్కుల కోసం రైతుల ఆందోళన



**ఏలూరు,తెలంగాణ దిశ:** వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

# ఎవ్వరికి పట్టని ఆదిమూలం!



**తిరుపతి,తెలంగాణ దిశ :** కొందరు రాజకీయ నేతలకు పాపం.. ఏ పార్టీలో ఉన్నా సుఖం ఉండదు. ఎమ్మెల్యేగా గెలిచారన్న మాటే కానీ వారు వార్డు సభ్యుడి కంటే హీనంగా చూస్తారు. అందులోనూ రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో ఇటువంటి పరిస్థితి ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోవాల్సిందే. అది వైసీపీ అధికారంలో ఉంటే రెడ్డి సామాజికవర్గం నేతలు ఆధిపత్యం వహిస్తారు. టీడీపీ అధికారంలో ఉంటే కమ్మ సామాజికవర్గం నేతలు పెత్తనం చేస్తారు. ఫలితం మాత్రం సేమ్ టు సేమ్. అక్కడ ఎమ్మెల్యేల మాట చెల్లుబాటు కాదు. పార్టీని నడిపించే అధికార పార్టీ నేతల మాటకే విలువ ఉంటుంది. అధికారులు సయితం వారికే సెల్యూట్ కొడతారు.రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా... చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏ మాత్రం లేదు. సత్యవేడు నియోజకవర్గం నుంచి కోనేటి ఆదిమూలం 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచారు. అయితే అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన మాట చెల్లుబాటు కాలేదు. అంతా అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనమే నడిచింది. తన నియోజకవర్గం కాకపోయినా చిత్తూరు జిల్లా కావడంతో పెద్దిరెడ్డి చెప్పినట్లు అధికారులు నడుచుకునే వారు. ఆదిమూలం మాత్రం పేరుకు ఎమ్మెల్యేగా ఉన్నా ఏ ప్రయోజనమూ లేదు. పెద్దిరెడ్డితో కోనేటి ఆదిమూలం విభేదించడంతో ఆయనను తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఎంపీగా పోటీ చేయాలని అన్నారు. దీనికి ఇష్టపడని ఆదిమూలం టీడీపీలో చేరిపోయారు.. టీడీపీ నుంచి 2024 ఎన్నికల్లో టిక్కెట్ తెచ్చుకున్న కోనేటి ఆదిమూలం రెండోసారి కూడా గెలిచారు. అయినా పరిస్థితుల్లో ఏమాత్రం మార్పురాలేదు. ఆయనపై లైంగిక వేధింపుల కేసు నమోదయింది. దీంతో తెలుగుదేశం పార్టీ ఆదిమూలం కోనేటిని సస్పెండ్ చేసింది. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై కేసు నమోదయింది. తనపై కుట్ర జరిగిందని ఆయన చెప్పినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేశారు. తర్వాత న్యాయస్థానంలో బాధితురాలు ఆ కేసును విత్ డ్రా చేసుకోవడంతో ఆదిమూలం కోనేటి పై కేసును కొట్టి వేశారు. కేసు ఏమీ లేదని తెలిసిన తర్వాత, బాధితురాలు స్వయంగా ప్రకటన చేసిన తర్వాత కూడా కోనేటి ఆదిమూలం పరిస్థితుల్లో మార్పు రాలేదు. దీంతో కోనేటి ఆదిమూలంకు కోపం నషాళానికి అంటింది. ఎంతమంది తనపై పెత్తనం చలాయిస్తారంటూ మండిపడ్డారు. కొద్ది రోజులుగా తనా? పార్టీకి దూరంగా ఉంటే నియోజకవర్గంలో ఎవరు పడితే వాళ్లు వస్తారా? అని ఆయన నిన్న ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేకు కాకుండా పార్టీలో ఉన్న ఇతరులకు పోలీసులు ఎలా సెల్యూట్ కొడతారంటూ ఆదిమూలం కోనేటి మండిపడ్డారు. ప్రజల ఓట్లతో గెలిచిన తనను కాదని, ఒకరు కో- ఆర్డినేటర్ గా, మరకొరు పరిశీలకుడిగా చెప్పుకుంటూ నియోజకవర్గంలో పనులన్నీ చక్కబెట్టుకుంటున్నారని, తనపై తప్పుడు ప్రచారం చేసిన వారినే వీరు వెనకేసుకు వస్తున్నారని ఆదిమూలం కోనేటి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆదిమూలం ఆవేదన పట్టించుకునే వారెవరు?

# అన్నమయ్య జిల్లా మహిళల అద్భుతాలు!

**కడప,తెలంగాణ దిశ :** అన్నమయ్య జిల్లా మహిళలు రసాయన ఎరువులకు దూరంగా ప్రకృతి వ్యవసాయంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. పొదుపు సంఘాలతో కలిసి చిరుధాన్యాల తినుబండారాలు తయారు చేసి విక్రయిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. కూరగాయలు, ఆకుకూరలు పండిస్తూ, రాగి లడ్డూలు, కొర్ర పాయసం వంటి వాటిని మండల కేంద్రాల్లో అమ్ముతున్నారు. వారానికి రూ.14 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం పొందుతూ, కుటుంబానికి లక్ష నుంచి రెండు లక్షల వరకు సంపాదిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రసాయన ఎరువుల కారణంగా పంటలు విషపూరితం అవుతున్నాయి. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయం వైపు ఎంతోమంది రైతులు మొగ్గు చూపుతున్నారు. అన్నదాతలు మాత్రమే కాదు.. అన్నమయ్య జిల్లాలోని మహిళలు పొదుపు సంఘాలతో పాటు ప్రకృతి వ్యవసాయం కూడా చేస్తున్నారు. చిరుధాన్యాలతో తినుబండారాలు తయారు చేసి అమ్ముతున్నారు.. తద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. ప్రకృతి వ్యవసా యంలో రాణిస్తున్నారు.. లాభాలు కూడా పొందుతున్నారు. అన్నమయ్య జిల్లా అయ్యవారిపల్లె, చింతలవారిపల్లె, చింతపర్తి, నగిరి మడుగ, బూడిద వేడుకు చెందిన 15 మంది మహిళలు కలిసి ఒక సంఘంగా ఏర్పడ్డారు. వారికి అందుబాటులో ఉన్న తక్కువ విస్తీర్ణంలోనే ఏకంగా ఏడు రకాల కూరగాయలు, ఆకుకూరలు నేచరల్‌గా పండిస్తున్నారు. అంతేకాదు చిరుధాన్యాలతో తినుబండారాలు తయారు చేస్తున్నారు.. వీటిలో రాగి లడ్డూలు, కొర్ర పాయసం, సద్ద మురుకులు వంటివి ఉన్నయాయి. ఇలా పండించిన కూరగాయలు, ఆకుకూరలు.. తయారు చేసిన తినుబండారాలను తీసుకెళ్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల దగ్గర విక్రయిస్తున్నారు.. ప్రతి సోమవారం అమ్మకాలు జరుగుతున్నాయి.ఇలా ప్రతి సోమవారం ఒక్క రోజులోనే దాదాపు 4 నుంచి 5 క్వింటాళ్ల కూరగాయలు అమ్ముతు సక్సెస్ అయ్యారు. ఇలా వీరు రూ. 14వేల నుంచి రూ. 20వేల వరకు ఆదాయం సంపాదిస్తున్నారు. ఏడాది పొడవునా దిగుబడి వస్తూనే ఉంటుందని మహిళా రైతులు చెబుతున్నారు. ఇలా తమ సంఘంలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ. లక్ష నుంచి రూ. రెండు లక్షల వరకు ఆదాయం వస్తుంది అంటున్నారు. వీరు స్టాల్స్ ద్వారా వారానికి ఒకరోజు అమ్మకాలు చేయడంతో మంచి ఆదాయం వస్తోంది. తాము కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నామని.. ఈ విధానం అటు మహిళలతో పాటుగా ఇటు ప్రజలకు మంచిదన్నారు.తాము స్వయం గా ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకుంటున్నామని చెబుతున్నారు మహిళలు. ఇటీవల కాలంలో ప్రజలు ప్రకృతి ఉత్పత్తులను కొనడానికి ఆసక్తి పెరిగిందని.. తాము ఏడాదికి లక్ష రూపాయలకు తగ్గకుండా ఆదాయం పొందుతున్నామంటున్నారు. అది కూడా తాము ప్రకృతి విధానంలో వ్యవసాయం చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నాము అంటున్నారు. నాణ్యమైన ఆహార ఉత్పత్తులను తయారు చేసి స్వయం గా అమ్ముకుంటున్నామని.. తమకు ఆర్థికంగా ఉపయోగంగా ఉంటుందంటున్నారు. ఇలా సంపాదించిన డబ్బులతో తమ పిల్లలను చదివిస్తూ, కుటుంబాన్ని పోషిస్తున్నామంటున్నారు. తామంతా కలిసి వ్యవసాయం చేస్తున్నామని.. అలాగే తినుబండారాలు తయారు చేసి అమ్ముతున్నామంటున్నారు మహిళలు. ఇలా మంచి ఆదాయం వస్తోం దని.. తాము రాబోయే రోజుల్లో మరింత విస్తీర్ణంలో పంటలు పండిం చాలని భావిస్తున్నట్లు తెలిపారు. తాము కూడా భవిష్యత్‌లో పెద్ద ఎత్తున అమ్మకాలు జరపాలని ఆలోచన ఉందన్నారు. ఈ ఆలోచన ఒక్క అన్నమయ్య జిల్లాకు మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు కూడా ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

# అయోమయంలో సచివాలయ మహిళా పోలీసులు!



**అమరావతి,తెలంగాణ దిశ:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామవార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసుల పరిస్థితి అయోమయంగా మారింది. వీరు పోలీస్ శాఖ నియంత్రణలోకి వస్తారా లేక మహిళా శిశుసంక్షేమశాఖ నియంత్రణలోకి వస్తారా అనే విషయాన్ని ప్రభుత్వం ఇంతవరకు స్పష్టం చేయకపోవడమే దీనికి కారణం. మహిళా పోలీసుల రిక్రూట్ సమయంలో మహిళా శిశు సంక్షేమానికి సం బంధించిన బాధ్యతలు నిర్వహించా లని పేర్కొని, ఆచరణలో పోలీస్ విధులకు తమని కేటాయించే విధంగా ప్రభుత్వం వ్యవహరించనుందని వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయని మ హిళా పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం సచివాలయ మహిళా పోలీసుల్లో 60శాతం మేరకు పోలీస్ విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు, మిగిలిన 40శాతం మంది మహిళా శిశుసంక్షేమ శాఖ పరిధిలో పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు చెబుతోంది. పోలీస్ ట్రైనింగ్ అకాడమీ ద్వారా రిక్రూట్ కాక పోవడంతో పోలీస్ డ్యూటీలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న మహిళలకు త్వరలో షార్ట్ టమ్ పోలీస్ శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రక్రియకు ప్రభుత్వం త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. వీరికి రెగ్యులర్ పోలీస్ డ్యూటీలు కాకుండా కేవలం పోలీస్ స్టేషన్‌లోపల నిర్వహించే పోలీస్ విధులకు పరిమితం చేసే ఆలోచనలో పోలీస్ శాఖ ఉన్నట్లు సమాచారం. పోలీస్ స్టేషన్‌లో విధులంటే రిసెప్షన్, రైటర్‌కు సహాయకారిగా ఉండటం, సెంట్రీ డ్యూటీలు, మహిళా నేరస్తులకు ఎస్కార్ట్ డ్యూటీలు లాంటి వాటిల్లో వీరి సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉండొచ్చని ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈ అంశంపై ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించేందుకు కసరత్తును ప్రారం భించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. తమ ప్రమోషన్ ఛానెల్ ఎలా ఉంటుందో కూడా ప్రభుత్వం వెల్లడించాలని సచివాలయ మహిళా పోలీసులు కోరుతున్నారు.

# ఫారెస్ట్ కమిటీల ఏర్పాటు..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో అటవీ విస్తీర్ణం ఏటా తగ్గుతూ వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27,688 చ.కి.మీ. అటవీ విస్తీర్ణమే ఉందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24.69 శాతం మాత్రమే. ఇటీవల విడుదలైన ఫారెస్ట్ సర్వే రిపోర్ట్‌లో 2021 2023 మధ్య దాదాపు 100.42 చ.కి.మీ. అటవీ భూమి తగ్గినట్టు వెల్లడైంది. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం అటవీ విస్తీర్ణం పెంచాలని నిర్ణయించింది.ఓ వైపు వన మహోత్సవంలో భాగంగా చెట్ల పెంపకం చేపడుతూనే.. వాటి సంరక్షణకు కావాల్సిన చర్యల పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఒక కమిటీని కూడా నియమిందింది.దేశవ్యాప్తంగా అటవీభూములపరిరక్షణకోసం సుప్రీం కోర్టు ఇదివరకే పలు మార్గదర్శకాలను జారీ చేసింది. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు భూముల గుర్తింపు కోసం కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్) డాక్టర్ సీ సువర్ణ చైరపర్సన్ గా ఆరుగురు సభ్యులతో తాజాగా కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో వైల్డ్‌లైఫ్ ఎక్స్‌పర్ట్స్, రిటైర్డ్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శంకరన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్ఏ) చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్టేషన్ ప్రతినిధి, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మాధవరావు, ఖమ్మం,రాజన్న జిల్లా అటవీశాఖ అధికారులను సభ్యులుగా నియమిం చింది. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అటవీ, అటవియేతర ప్రభుత్వ భూములను గుర్తించనుంది. ఒకవేళ ప్రభుత్వ భూము ల్లో చెట్లు, పొదలు ఉంటే దాన్ని డీమ్డ్ ఫారెస్ట్‌గా పేర్కొనుంది.అటవీ భూములను గుర్తించి, వాటిని డాక్యుమెంట్ చేయనుంది. రెవెన్యూ, అటవీ శాఖల అధికారుల సమన్వయంతో జాయింట్ సర్వేలు చేపట్టనుంది. అటవీ భూముల అక్రమణలను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోకున్నారు. అటవీ భూములను రియల్ ఎస్టేట్, మైనింగ్, ఇతర కార్యకలాపాల కోసం దుర్వినియోగం చేయకుండా, పోరంబోకు,

రెవెన్యూ, దేవాదాయం, ఇతర ప్రభుత్వ భూములకు రక్షణగా ఈ కమిటీ రిపోర్ట్ నిలుస్తుందని సంబందిత అధికారులు పేర్కొంటున్నారు. అటవీ ప్రాంతంగా పరిగణించిన భూములు, అటవీ లక్షణాలు కలిగిన ప్రాంతం, అటవీ బయట ఉన్న భూములను గుర్తించడానికి ప్రభు త్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించింది. ఇలాంటి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నా.. వాటిని అటవీ భూముల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.అధికారికం గా అడవులుగా వర్గీకరించని ప్రాంతాలతో పాటు అడవు లుగా అర్హత ఉన్న భూములను గుర్తించి డ్యాక్యుమెంట్ చేయనుం ది. చట్టబద్ధంగా అటవీ ప్రాంతంగా ప్రకటించకపోయినా, వర్గీకరించకపోయినా అటవీ ప్రాంత లక్షణా లుంటే కమిటీ ఫీల్డ్ సర్వే చేసి డీమ్డ్ ఫారెస్ట్‌గా గుర్తించనున్నది. ప్రభుత్వ భూమిలో దట్టమైన చెట్లు, పొదలు పెరిగితే వాటిని కూడా అడవుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది.



పహల్గాం ఉగ్రదాడి..

## రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన

# అమెరికా

వాషింగ్టన్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను ఊచకోత కోసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను అగ్రరాజ్యం అమెరికా ఉగ్ర సంస్థగా ప్రకటించింది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబాకు అది ముసుగు సంస్థ అని పేర్కొన్నది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. హిందువులను లక్ష్యంగా చేసుకుని చేసిన ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాల్పడింది తామేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకున్నది. ఈ నేపథ్యంలో టీఆర్ఎఫ్‌ను అమెరికా విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

ది రెసిస్టెంట్ ఫ్రంట్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థ గా, ప్రత్యేకంగా నియమితమైన గ్లోబల్ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌గా అమెరికా గుర్తిస్తున్నట్లు మార్కో రూబియో ప్రకటించారు. 2008 ముంబై ఉగ్రదాడి తర్వాత భారత్‌లో చోటుచేసుకున్న దాడుల్లో పహల్గాం ఘటనే అతిపెద్దదని చెప్పారు. భారత భద్రత దళాలపై గతంలో జరిగిన పలు దాడులకు టీఆర్ఎఫ్ బాధ్యత వహించిందన్నారు. కాగా, పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌పై దాడులు చేపట్టి ఉగ్రమూకల క్యాంపులను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే.

**పేరుకే టీఆర్ఎఫ్..:**

టీఆర్ఎఫ్ 2019లో లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థగా ఏర్పడింది. ఇది లష్కరేకు ఉన్న మరో పేరుతప్ప మరేమీకాదు. . పుల్వామా దాడి, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 ఆర్టికల్ రద్దు తర్వాత ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ పరిశీలన నుంచి తప్పించుకునేందుకు పాక్ ఆర్మీ, ఐఎస్ఐ వ్యూహకర్తలు టీఆర్ఎఫ్ అనే పేరుతో లష్కరే కోర్ గ్రూప్‌ను తెరపైకి తెచ్చారు. గత మూడునాలుగేండ్లుగా జమ్ముకశ్మీర్‌లో వలస కార్మికులు, కశ్మీరీ పండిట్లతోపాటు సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నది. 2021 జూన్‌లో జమ్ములోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌పై డ్రోన్ దాడులు చేసింది. ఈ నేపథ్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2023 జనవరిలో టీఆర్ఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. 2022లో దీని కమాండర్ సజ్జాద్ గుల్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది.

# నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి

**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి తెలి పారు. వె నుకబడిన తరగతుల అభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకు లకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ద్వారా 4 రోజుల పాటు హైదరాబాద్ లో అందిం చడం జరుగుతుందని అన్నా రు. శిక్షణ సమయంలో అభ్యర్థుల కు భోజన సదుపా య ంతోపాటు, టిఏ, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వయసు లోపు ఉండాలని , ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని , ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం అందుతుందనివీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత కల అభ్యర్థులు తమ దరఖాస్తులను tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, ఆధార్ కార్డు కుల, పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు జత చేసి పెద్దపల్లి కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల సమర్పించాలని , నిరుద్యోగ ఎంబీసీ యువతీ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి పేర్కొన్నారు.

# భారీగా తగ్గిన బియ్యం ధరలు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో సన్న బియ్యం ధరలు భారీగా తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేట్లు అమాతం దిగి వచ్చాయి. గతంలో క్వింటా రూ.5-6వేల మధ్య పలికిన ధరలు, ప్రస్తుతం భారీగా తగ్గాయి. క్వింటా సన్నబియ్యం రూ.4- 4,500 వేల మధ్య దొరుకుతున్నాయి. సన్న వడ్లకు సర్కార్ బోనస్ ప్రకటిం చటం, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, మూడు నెలల రేషన్ కింద సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో మార్కెట్‌లో బియ్యం ధరలు గణనీయంగా తగ్గాయి.రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ సన్న వడ్లపై రూ.500 బోనస్ ప్రకటించడంతో సన్న వడ్ల సాగు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయింది. దీంతో ధాన్యం దిగుబడి భారీగా పెరిగి, సప్లై కూడా పెరిగింది. ఇది ధరలపై ప్రభావం చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 2.60 కోట్ల మంది రేషన్ లబ్ధిదారులకు 17,349 రేషన్ షాపుల ద్వారా గత నెలలో మూడు నెలలకు సంబంధించి 4.73 లక్షల టన్నుల సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ భారీ పంపిణీ కారణంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం డిమాండ్ గణనీయంగా తగ్గింది.దానికి తోడు తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల నుండి సన్న బియ్యం ఆర్డర్లు తగ్గడం కూడా ధరల పతనానికి మరో కారణమని వ్యాపారులు చెబుతున్నారు.కాగా, జూన్ నుంచి క్రమంగా బియ్యం ధఱలు తగ్గుతున్నాయి. జూలై మొదటి వారంలో మరింత పడిపోయాయి. గత ఏడాది క్వింటాల్ రూ.5,600 ఉన్న హెచ్‌ఎంటీ రకం బియ్యం ధర ఇప్పుడు రూ.4,600కు తగ్గింది. కర్నూల్ మసూరి రకం రూ.4,000కు చేరుకోగా, జై శ్రీరాం రకం రూ.5,800 నుంచి రూ.4,600కు పడిపోయింది. ఆర్‌ఎన్‌ఆర్, సాంబా రకాల ధరలు కూడా క్వింటాల్ రూ.1,000 వరకు తగ్గాయి.తగ్గిన ధరలు మధ్యతరగతి వినియోగదారులకు ఎంతో ఊరట కలిగిస్తున్నాయి. రేషన్ కార్డులు లేని సుమారు 30 లక్షల కుటుంబాలకు, నెలకు 60 వేల టన్నుల బియ్యం అవసరం ఉ ండగా.. వారికి ఈ ధరల తగ్గుదల లాభదాయకంగా మారింది. అయితే, బహిరంగ మార్కెట్‌లోని బియ్యం వ్యాపారులకు గిరాకీ 20 శాతానికి పైగా పడిపోయింది. హైదరాబాద్ నగరంలోని రైస్ షాపుల్లో రోజువారీ కొనుగోళ్లు భారీగా తగ్గాయని, కొన్ని ప్రాంతాల్లో బోనీ కూడా లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో నెలకు 250 క్వింటాళ్ల బియ్యం అమ్మిన షాపులు ఇప్పుడు 100 క్వింటాళ్లు కూడా అమ్మలేని పరిస్థితి నెలకొందని రామంతపూ ర్‌కు చెందిన ఓ హోల్‌సేల్ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ టిక్కెట్లపై 100 వరకు తగ్గింపు



**అనంతపురం,తెలంగాణ దిశ :** ఏపీఎస్‌ఆర్టీసీ ప్రయాణికులకు బంపరా ఫర్ ప్రకటించింది.. బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం నుంచి కొన్ని ప్రధాన నగరాలకు వెళ్లే బస్సులు ఛార్జీలను తగ్గించారు. ఈనెల 31 వరకు తగ్గింపు ఛార్జీలు అమల్లో ఉంటాయని.. వెన్నెల ఏసీ, స్లీపర్ బస్సుల్లో 20 శాతం, ఇంద్ర బస్సులకు 15శాతం ఛార్జీలు తగ్గించినట్లు తెలిపారు. అనంతపురం నుంచి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, విజయవాడకు ఈ ఛార్జీలు తగ్గించామన్నారు. అనంతపురం నుంచి వెళ్లడంతో పాటుగా తిరుగు ప్రయాణంలో కూడా ఈ ఛార్జీలు వర్తిస్తాయన్నారు తాడిపత్రి నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గతంలో బస్ ఛార్జీ రూ.1105 ఉంటే.. తాజాగా ఆ రేటు రూ.884కు తగ్గించారు.

అలాగే అనంతపురం నుంచి విజయవాడ వెళ్లేందుకు గతంలో రూ.961 ఉంటే.. తాజాగా రూ.817కు తగ్గించారు. అనంతపురం నుంచి చెన్నైకు గతంలో రూ.832 ఉంటే.. తాజాగా దానిని రూ.708కు తగ్గించారు. అనంతపురం నుంచి తిరుపతికి గతంలో రూ.579 ఉంటే.. తాజాగా ఆ ధరను రూ.493కు తగ్గిస్తూ ఆర్టీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంటే ఒక్కో రూట్‌లో రూ.100 నుంచి రూ.150 వరకు ఛార్జీలను తగ్గించింది ఆర్టీసీ.ప్రైవేటుకు దీటుగా ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకొనే క్రమంలో వెళ్లేందుకు ఛార్జీలను తగ్గించినట్లు ఆర్‌ఎం సుమంత్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాసం కావడంతో పెద్దగా ప్రయాణికుల రద్దీ ఉ ండకపోవడంతో.. ఆర్టీసీకి ఆదాయం పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నామన్నారు. ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఊరట లభించింది అని చెప్పాలి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.అనంతపురం మాత్రమే కాదు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని ఆయా డిపోల్లో బస్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏసీ బస్సుల్లోనే ఎక్కువశాతం ఛార్జీలను తగ్గించారు. ఆ డిపోలో నుంచి హైదరాబాద్ సహా ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల టికెట్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

# శానిటేషన్ సంగతి అంతేనా?

కరీంనగర్, : కరీంనగర్ నగరపాలక సంస్థ దిన దినం విస్తరిస్తుండగా పారిశుధ్య సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. శివారు గ్రామాలు విలీనం కావడంతో గతంలో ఉన్న 60 డివిజన్లు 66 గా మారాయి. ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని కీలకమైన పారిశు ధ్య వి భాగం ఒక ఔట్ సోర్సింగ్ అధికారి చేతిలో ఉంది. ఒకప్పుడు పారిశుధ్య విభాగంలో అవార్డులు అందుకున్న కరీంనగర్ నగరపాలక సంస్థ నేడు అస్తవ్యస్తంగా మారింది. నగరపాలక సంస్థ పరిధిలో 92 మంది ఉద్యోగులు పారిశుధ్య విభాగంలో పనిచేస్తుండగా 1100 మంది వరకు ఔట్ సో ర్సింగ్ కింద పనిచేస్తున్నారు. ప్రతి డివిజన్ ఒక జవాను, జవాను కింద 11 నుంచి 15 మంది వరకు పారిశు ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. జవాన్లపైన సానిటరీ ఇన్స్పెక్టర్లు పని చేస్తున్నారు. అయితే ఒకరిపై ఒకరి నియంత్రణ కొరవడడంతో పారిశుధ్య విభాగం అస్త వ్యస్తంగా మారి నగరంలో పారిశుధ్యం పడకేసింది. మొన్నటి వరకు పాలకవర్గం ఉండగా ఆయా డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు తమ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకునేందుకు ప్రయత్నించేవా రు.ఇప్పుడు డివిజన్ల వారీగా ని యమించిన అధికా రులు ఇతర విభాగాలకు చెందినవారు కావడం, వారు త మ తమ శాఖల్లో తలమునకలై ఉంటుండడంతో డివిజన్లలో పారిశుధ్య పనులు పర్య వేక్షించేవారు కరువయ్యారు. జవాన్లు ఉద యం 7 గంటల నుంచి కార్మికులు పని దిగే వరకు నాలుగు పర్యాయా లు అటెండెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ అటెండెన్స్ విధానానికి జవాన్లు స్వస్తి పలికి కొన్ని చోట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తూ పారిశుధ్య ఆటో నిర్వాహకుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుకున్నాయి.కార్మి కులు ఇదేమని అడిగితే ఉద్యోగాల నుండి తీసివేస్తూ భయ భ్రాంతులను సృష్టిస్తున్నారు. నె ల రోజుల క్రితం ముగ్గురు కార్మికులను తొలగించగా బీఆర్ఎస్‌యూ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మీరు ఆందోళన చేస్తున్నా రు కనుక మిమ్ములను తీసుకోమని అధికారులు హెచ్చరిస్తుండడంతో కార్మికులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమవుతు న్నారు.గతం లో సానిటేషన్ విభాగం ఆ శాఖ పరిధి అధికారుల చేతిలో ఉండేది. గత కమిషనర్ ఔట్ సోర్సింగ్ విభాగానికి చెందిన ఒక అధికారికి అప్పజెప్పి ఫుల్ పవర్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన కిందే సానిటేషన్ విభాగం ఉంది. డీజిల్ కూపన్ల జారీ నుండి పారిశు ధ్య విభాగాన్ని ఆయనే పర్యవేక్షిస్తుంటారు. కొందరు జవాన్లు డబ్బులు వసూలు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆ అధికారిని తప్పుదోవ పట్టిస్తుండ డంతో పారిశుధ్యంపడకేసింది. పారిశుధ్య విభాగంలో ప్రస్తుతం నెలకొ న్న పరిస్థితులకు ఎన్విరాన్మెంట్ ఏఈ స్వామిదే బాధ్యత. తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకుని ఈ విభాగాన్ని చక్కదిద్దాలి. పారిశుధ్య విభాగంలో కార్మికుల సమస్యలను పరిష్కరించి తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోకుంటే సమ్మెబాట పట్టవలసి ఉంటుంది.

# ఏపీలో వారందరికి సంక్షేమ పథకాలు కట్..


**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ఏపీలో వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారికి పథకాలు రావన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేదని, ప్రస్తుతం అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామని ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ఈగల్ ఐజీ రవికృష్ణ తెలిపారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారందరికి సంక్షేమ పథకాలను నిలిపివేసే ఆలోచనలో ఉందన్నారు హోంమంత్రి వంగలపూడి అనిత. ఇకనైనా పద్దతి మార్చుకుంటే బావుంటుందని వార్నింగ్ ఇచ్చారు. అనవసరంగా జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, ఈగల్ ఐజీ రవికృష్ణ అమరావతి సచివాలయంలో మాట్లాడారు.. కీలక వ్యాఖ్యలు చేవారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని.. ఆ దిశగా మార్చడానికి కృషి చేస్తున్నామని.. గంజాయి కేసులో పట్టుబడిన వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలిపివేసే ఆలోచనలో ఉంది అన్నారు. గంజాయి సాగును అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. గిరిజనులకు ఉపాధి కల్పించడానికి పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.రాష్ట్రంలో గంజాయి సాగును తగ్గించామన్నారు హోంమంత్రి అనిత.

గతంలో 20 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగేది.. ఇప్పుడు అది 90 ఎకరాలకు తగ్గిందని వివరించారు. త్వరలోనే గంజాయి సాగును పూర్తిగా నివారిస్తామని.. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అన్నారు. ఈ ఏడాది 2 కోట్ల పండ్ల మొక్కలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు.

'గత ఏడాది కాలంలో 831 కేసుల్లో 2,114 మందిని అరెస్టు చేశాము. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు 23,770 కిలోల గంజాయి, 27 లీటర్ల హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.. 293 వాహనాలను సీజ్ చేశారు. అలాగే గంజాయి సాగును ప్రోత్సహిస్తున్న ఏడుగురికి చెందిన దాదాపు రూ.7.75 కోట్ల విలువైన ఆస్తులను కూడా సీజ్ చేశాము' అని హోంమంత్రి అనిత వివరించారు.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. దీనిలో 150 షాపులను మూసివేశారు. ఒడిశా నుంచి వచ్చే రైళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఈగల్ బృందాలు, రైల్వేశాఖ కలిసి తనిఖీలు చేశాయి. ఆరుగురిని అరెస్టు చేసి 37 కిలోల గంజాయి, 152 గంజాయి చాక్లెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు ఒకప్పుడు గంజాయికి హబ్‌గా ఉండేవి. కానీ ఇప్పుడు అక్కడ మంచి కాఫీని పండిస్తున్నారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ఏజెన్సీలో 325 హాట్ స్పాట్‌లను గుర్తించాము. గిరిజనుల జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ పంటల సాగుకు సహాయం చేస్తున్నాము. ఎక్సైజ్ ఆదాయంలో 2% ఈగల్ విభాగానికి కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది' అన్నారు.

ఏపీ హోంమంత్రి అనితకు ఊహించని అనుభవగంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈగల్ ఐజీ రవికృష్ణ. 'విశాఖ ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరు గతంలో గంజాయి హబ్‌గా పేరు ఉంటే.. ఇప్పుడు అత్యుత్తమమైన కాఫీకి బ్రాండ్‌గా మారుతున్నాయి. త్వరలో ఆపరేషన్ గరుడ 2 మొదలవుతుంది. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడినా, అమ్మినా 1972కు సమాచారం ఇస్తే 24గంటలు ఈగల్ సిబ్బంది అందుబాటులో ఉండి చర్యలు తీసుకుంటారు' అని వివరించారు.

# కనిపించని చంద్రబాబు మార్క్..



**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద పెద్ద భారం ఉంది. చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకానికి ఈ టర్మ్ అసలైన సమయమని విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. 1995 నుంచి 2004 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆయన అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి పదవిని నిలుపుకోగలిగారు. తనకు తానే ముఖ్యమంత్రిని కానని, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని ప్రకటించు కున్నారు. ఇక ఆకస్మిక తనిఖీల పేరుతో అధికారులను హడలెత్తించారు. చంద్రబాబుకు గ్లామర్ లేదు. కానీ తన రాజకీయ చాణక్యంతో పలు మార్లు ఒంటిచేత్తో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఎన్టీఆర్ నుంచి పార్టీని తన చేతుల్లోకి తీసుకున్నా కార్యకర్తలను, నందమూరి కుటుంబ సభ్యులను ఒప్పించి మెప్పించగలిగారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత నూతన ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఆయనను ప్రజలు ఎంచుకున్నది కూడా ఆయన నాయకత్వం.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్న నమ్మకమే. అందుకే ప్రజలు గెలిపించారు. 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పటికీ రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు. అందుకు తగిన సమయం లేదని ఆయన చెప్పిన కారణాన్ని జనం నమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే హైదరాబాద్ నుంచి రాజధానిని అమరావతికి తరలించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసినా అనేక కారణాలతో జాప్యం జరగడంతో ప్రజలు కూడా చంద్రబాబు చెప్పిన మాటలను విశ్వసించారు. ఇప్పుడు చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. అయితే చంద్రబాబు మార్క్ పాలన ఇప్పటి వరకూ ప్రారంభం కాలేదన్న అభిప్రాయం ప్రజల్లో కనపడుతుంది. సంక్షేమ కార్యక్రమాలను ఆలస్యంగా అమలు చేయడమే కాకుండా అభివృద్ధి పనులను కూడా వేగంగా చేయకపోవడంతో కొంత భిన్నమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. కొత్తగా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేరెన్నిక గన్న పరిశ్రమలు ఏపీకి రాలేదు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయినా అవి పూర్తవుతాయో లేదో తెలియడం లేదు. ఎందుకంటే సరైన వాతావరణ పరిస్థితులు కనిపించడం లేదు. దీనికి తోడు మళ్లీ అదనంగా ఇరవై వేల ఎకరాల భూమిని సేకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా ఎవరూ హర్షించడం లేదు.. ఏడు పదులు దాటిన వయసులోనూ ఆయన ఇప్పటికీ కష్టపడుతున్నారు. కంపెనీలు రాక కోసం అనేక పర్యటనలు చేస్తున్నారు. ఢిల్లీకి వరసబెట్టి తిరుగుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి సింగపూర్ పర్యటనకు కూడా వెళుతున్నారు. పరిశ్రమల స్థాపన కోసం ఆయన ఐదు రోజుల పాటు సింగపూర్ లోనే ఉ ంటారు. రేపు ఢిల్లీకి వెళుతున్నారు. రెండు రోజులు అక్కడే ఉండి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజక్టులు, నిధులు గురించి ప్రయత్నం చేయడానికే ఢిల్లీకి వెళుతున్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకున్నారు. అమరావతి రాజధాని మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. అయితే పక్కా ప్రణాళికతో వెళుతున్నప్పటికీ అనుకోని అవాంతరాలు ఈసారి కూడా ఆయన అనుకున్నది నెరవేరుతుందా? లేదా? అన్న అనుమానం అందరిలోనూ ఉంది. మరి చంద్రబాబు ఈ గండం నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

# క్రెడిట్‌కార్డులు తెగ వాడేస్తున్నారు..!




## తక్కువ వేతనాలు కారణమట..!

దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. బ్యాంకులు సైతం ఈఎంఐ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్ల పేరుతో ఆఫర్లు సైతం ఇస్తున్నాయి. తాజాగా ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి.తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు క్రెడిట్‌కార్డులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొంది. థింక్ 360 ఏఐ అధ్యయనం ప్రకారం.. నెలకు రూ.50వేల కంటే తక్కువ జీతం ఉన్న వారిలో 93శాతం మంది క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లు చెప్పింది. అదే సమయంలో స్వయం ఉపాధి పొందుతున్న 85శాతం మంది సైతం క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లుగా అధ్యయనం వెల్లడించింది. ఇప్పుడు పే తర్వాత (బీఎన్‌పీఎల్) సేవలను 18శాతం స్వయం ఉపాధి, వేతన జీవులు 15శాతం మంది ఉపయోగిస్తున్నట్లు డేటా పేర్కొంది. ఈ అధ్యయనం రూ.20వేల మంది ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులపై నిర్వహించింది. ఈ సందర్భంగా థింక్ 360 ఏఐ ఫౌండర్, సీఈవో అమిత్ దాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ క్రెడిట్ ల్యాండ్ స్కేప్‌లో క్రెడిట్‌కార్డులు, బీఎన్‌పీఎల్ ఇప్పుడు వేతన జీవులతో పాటు ఉపాధి పొందుతున్న వారికి ప్రతీ ఒక్కరికీ అవసరంగా మారాయన్నారు. పెరుగుతున్న ఫిన్ టెక్ కంపెనీలు డిజిటల్ లోన్ రెవల్యూషన్‌ను తీసుకువచ్చాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలు రూ.92వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చాయి. ఇది మొత్తం రుణాల సంఖ్యలో 76శాతం ఉ న్నట్లుగా సూచిస్తుందని పేర్కొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు తెలుసుకునేందుకు

# అధికారులకు సైన్ లాంగ్వేజీలో శిక్షణ

దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి స మస్యలను పరిష్కరించేందుకు సైన్ లాంగ్వేజి ఎంతగానో ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం పరిధిలోని కలెక్టరేట్ లో గల ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో అధికారులకు "బేసిక్ ఇండియన్ సైన్ లాంగ్వేజి" శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల్ని, వారి భావాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు సైన్ లాంగ్వేజి ఉపకరిస్తుందని అన్నారు. అందుకే జిల్లా జిల్లాలో మొదటగా జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడు రోజులపాటు సాగే ఈ శిక్షణ రోజుకు రెండు విడతలుగా ఉంటుందని అన్నారు. తదుపరి అన్ని పాఠశాలలు, భవిత కేంద్రాల సిబ్బందికి, ఆరోగ్యశాఖ అధికారులకు సైన్ లాంగ్వేజి శిక్షణ ఇస్తామని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు, ప్రయోజనాలను వారికి చెందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. సైన్ లాంగ్వేజి నేర్చుకొని వారి విన్నపాలను సరిగ్గా అర్థం చేసుకోవచ్చని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం



**నల్లగొండ ,తెలంగాణ దిశ :** ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణా నదిలో వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది. శ్రీశైలం నుంచి సాగర్ వైపు వరద కొనసాగుతోంది.

దీంతో సాగర్ జలాశయం కళకళలాడుతుంది. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 65,094 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 1650 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590.00 అడుగులు కాగా, ప్రస్తుత నీటి మట్టం 557.80 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 227.2912 టీఎంసీలుగా ఉంది.

# చిన్నగా ఉన్నప్పుడే నన్ను అలా అడిగారు..





జబర్దస్త్ షోతో పాపులర్ అయిన వారిలో రీతూ చౌదరి ఒకరు. ఆమె పలు సీరియల్స్, టీవీ షోస్ కూడా చేసింది. ఇప్పుడు యూట్యూబ్ వీడియోలతో పాటు పలు టీవీ షోలలో మాత్రమే సందడి చేస్తుంది. ఇక సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో రచ్చ చేస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఈ క్రమంలో కాస్టింగ్ కౌచ్‌పై కూడా నోరు విప్పింది. తాను పదో తరగతి చదువుతున్నప్పుడే అవకాశాల కోసం ట్రై చేసిందట. ఖమ్మంలో ఉండే తాను సీరియల్ ఆడిషన్ కోసం వాళ్ల నాన్నతో కలిసి హైదరాబాద్ వచ్చిందట. అయితే ఆడిషన్ అయ్యాక మేనేజర్ వచ్చి ఒక సీరియల్ యాక్టర్ పేరు చెప్పి అతనితో అలా ఉంటేనే అవకాశం వస్తుందని అన్నాడట.నువ్వు ఎవరిని తీసుకురావొద్దు, ఒక్కదానివే రావాలని చెప్పాడట. నాకు అప్పుడు వెలగలేదు. చిన్నపిల్లగా ఉన్నప్పుడే నన్ను అలా అడిగారు. సీరియల్ యాక్టర్ అలాంటి వాడా అని షాక్ అయ్యాను. ఇక నా కెరీర్ మొదలయ్యాక ఆ ఫేమస్ సీరియల్ యాక్టర్ తోనే ఓ సీరియల్ లో నటించాను. అప్పుడు ఆ యాక్టర్ ని.. ఆ సంఘటన గురించి అడగాలి అని అనుకున్నా కాని అడగలేకపోయాను. ఆ తర్వాత నాకు మళ్లీ అలాంటి సమస్య ఎదురు కాలేదు అని పేర్కొంది రీతూ చౌదరి. ఒకప్పుడు ట్రోల్స్, కామెంట్లని చాలా సీరియస్‌గా తీసుకునేదాన్ని. కానీ ఇప్పుడు ఏదైనన లైట్. నాన్న ఉన్నప్పుడు నాకు ఇవేం తెలియవు. అన్ని నాన్ననే చూసుకునేవారు. మా అమ్మానాన్నలది లవ్ మ్యారేజ్. మా అమ్మని చాలా అపురూపంగా నాన్న చూసుకున్నారు. నన్ను బాగా చూసుకునేవారు. ఉదయం షూటింగ్ ఉందంటే నా కన్నా ముందు లేచి జ్యూస్, ఫుడ్ ప్రిపేర్ చేసి ఇచ్చేవారు. నాన్న నాతో ఒక ఫ్రెండ్‌లా ఉండేవారు. నాన్నని నేను ఒరేయ్ అని పిలుస్తా. మందు కూడా కలిసి కొట్టాం. అంత కూల్‌గా ఉంటారు నాన్న. ఇప్పుడు నాన్న లేకపోయే సరికి చాలా బాధగా ఉంది. నాఫ్యామిలీని నేనే చూసుకోవాలని అర్థమైంది. నాన్న చనిపోయినప్పుడు మా ఇంట్లో కూర్చొని బంధువులు నవ్వుకోవడం చూసి నాకు రియాలిటీ అర్థమైంది. నాన్న నన్ను ఏ రోజు ఇలా ఉండు అలా ఉండు అని చెప్పలేదు. టోర్న్ జీన్స్, క్రాప్ టాప్స్ ఇలా నాకు నచ్చిన బట్టలు నేను వేసుకుంటా.. గుడికి వెళ్తే చీర కట్టుకుంటా, పబ్‌కి వెళ్తే ట్రెండీ డ్రెస్ వేసుకుంటా.. నా జీవితం నాకు నచ్చినట్లు నేనుంటా, ఎవరికి సమాధానం చెప్పాల్సిన పనిలేదు అని రీతూ పేర్కొంది.



# ఎలా ఉండే మహేష్.. ఎలా అయిపోయాడు..





సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరు. ఆయన గ్లామర్‌కి ఎవరైన ఫిదా కావల్సిందే. కృష్ణ నటవారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ తనదైన నటనతో స్టార్ హీరోగా ఎదిగాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు తన 29వ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇండియన్ సినిమా చరిత్రలోనే రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత భారీ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఏకంగా 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ మూవీతని ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాజమౌళి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే రాజమౌళి సినిమాలో హీరో లుక్ గత సినిమాల కన్నా భిన్నంగా ఉంటుందనే విషయం మనకు తెలిసిందే. ఇప్పుడు మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందనే చర్చ గత కొన్ని రోజులుగా నడుస్తుంది. ఈ క్రమంలో మహేష్ బాబు లేటెస్ట్ లుక్ లీక్ అయింది. ఇందులో హెయిర్, గడ్డం పొడవుగా కనిపిస్తున్నాయి. లేటెస్ట్ లుక్ మాత్రం ఫ్యాన్స్ కి షాకింగ్ గా ఉంది. అసలు అక్కడ ఉన్నది మహేష్ బాబా, ఇంకెవరా అని ఒక్కసారి ఆలోచనలో పడ్డారు సూపర్ స్టార్ ఫ్యాన్స్ గుర్తు పట్టకుండా మారాడని కొందరు కామెంట్ చేస్తున్నారు. కొందరు ఫ్యాన్స్ అయితే మహేష్ లుక్ చూసి సింహాన్ని దగ్గర నుంచి చూస్తున్నట్లు ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైన కూడా మహేష్ లుక్ సోషల్ మీడియాలో వైల్డ్ ఫైర్ లాగా వ్యాపించింది.

ఇక సినిమా విషయానికి వస్తే చిత్రాన్ని రాజమౌళి ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఆఫ్రికా అడవుల్లో మహేష్ తిరుగుతూ ప్రాణాంతక వ్యాధికి మెడిసిన్ తీసుకువచ్చే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు అర్థం అవుతుంది. రామాయణంలో లక్ష్మణుడిని కాపాడేందుకు హనుమంతుడు సంజీవని పర్వతాన్ని తీసుకువస్తారు. ఆ పాయింట్ ఇన్స్పిరేషన్ తో విజయేంద్ర ప్రసాద్ ఈ కథ రాసినట్లు చెప్పుకొస్తున్నారు. ఒడిశాలో తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం రెండో షెడ్యూల్ మరి కొద్ది రోజులలో జరుపుకోనుంది.

# దానిమ్మ పండ్లను తిన్న తరువాత తొక్కను పడేయకండి..

## వాటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!




దానిమ్మ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో దర్శనమిస్తుంటాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. దానిమ్మ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరు జ్యూస్ తాగేందుకు ఇష్టం చూపిస్తారు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మనకు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసే శక్తి దానిమ్మ పండ్లకు ఉంటుంది. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా తొక్కను ఎండబెట్టి పొడి చేసి దాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఇలా దానిమ్మ తొక్కను వాడితే ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కలతో పలు చిట్కాలను పాటించడం వల్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు.

**వాపులు, నొప్పులకు..:** దానిమ్మ తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ గింజల కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు దాని తొక్కలోనే ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గత వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.దానిమ్మ పండు తొక్కలోబయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. శరీరంలోని నొప్పులు తగ్గిపోతాయి.కండరాల నొప్పులనుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..:** దానిమ్మ పండు తొక్కలో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఈ తొక్కలో టానిన్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి పేగులు, జీర్ణాశయం గోడల మ్యూకస్ పొరను రక్షిస్తాయి. దీంతో విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణశక్తిని మెరుగు పరుస్తుంది. దానిమ్మ పండు తొక్కలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ సమస్యకు..:** షుగర్ వ్యాధి ఉన్నవారు దానిమ్మ పండు తొక్కలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. ఈ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. టైప్ 2డయాబెటిస్ ఉన్నవారు ఈ నీళ్లను సేవిస్తుంటే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ తగ్గుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలోయాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, దగ్గు, జలుబు వంటి బారిన పడిన వారు దానిమ్మ పండు తొక్క నీళ్లను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఇలా దానిమ్మ పండు తొక్క వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?




ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేస్తున్నారా? అయితే, మీ మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదట. 'అల్పాహారం–మానసిక ఆరోగ్యం'పై చేసిన ఓ సర్వే.. ఈ విషయాలను వెల్లడిస్తున్నది. 'హాంకాంగ్ యూత్ ఎపిడెమియోలాజికల్ స్టడీ ఆఫ్ మెంటల్ హెల్త్' పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం 15 నుంచి 24 ఏళ్ల వయసుగల 3,154 మందిని ఎంపిక చేశారు. వీరి రోజూవారి ఆహార అలవాట్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ఏదో ఒకటి తిన్నవారితో పోలిస్తే.. అల్పాహారం దాటవేసినవారు ఎక్కువ ఉద్రేకంతో, ఆందోళనతో, నిరాశతో కనిపించినట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న వారిలో 85% మంది ప్రతిరోజూ లేదా అడపాదడపా ఏదో ఒక అల్పాహారం తీసుకున్నారు. మిగిలిన 15% మంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా దాటవేశారు. ఈ సందర్భంగా అల్పాహారం తీసుకోని వారిలో శ్రద్ధ తగ్గిపోవడం, స్వీయ నియంత్రణను కోల్పోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు అధ్యయనకారులు చెబుతున్నారు.

ఇక అల్పాహారం దాటవేసేవారు తక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారని, పేలవమైన పనితీరును కనబర్చినట్లు గుర్తించారు. ఉద్యోగాలలోనూ తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారని నివేదించారు. బ్రేక్‌ఫాస్ట్‌ను దాటవేయడం వల్ల మధ్యాహ్నం వరకే నిస్సత్తువ ఆవహిస్తుందనీ, దాంతో దేనిమీదా శ్రద్ధ పుట్టదని చెబుతున్నారు.

అందుకే, ఏ రకమైన ఆహారం, ఎంత పరిమాణంలో తింటారనే విషయాలతో సంబంధం లేకుండా.. ఉదయంపూట ఏదో ఒకటి తినడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక అల్పాహారం వల్ల మానసిక ఆరోగ్య ప్రయోజనాలతోపాటు శారీరక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత.. మధ్యాహ్నంపూట తక్కువ కేలరీలు తీసుకుంటారు. దాంతో బరువు అదుపులో ఉంటుంది. రక్తంలోనూ చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

# కొవిడ్ టీకాలతో నాడీ సమస్యలు



## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్

బెంగళూరు: కొవిడ్–19 ఇన్ఫెక్షన్, కొవిడ్ టీకాలకు నాడీ సంబంధ సమస్యలకు సంబంధం ఉన్నట్లు తెలిసింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ నిర్వహించిన క్లినికల్ స్టడీస్‌లో ఈ విషయం వెల్లడైంది. 2020 మార్చి–సెప్టెంబరు మధ్య కాలంలో న్యూరలాజికల్ అస్వస్థతలతో బాధపడుతున్న 3,200 మంది రోగుల హాస్పిటల్ రికార్డులను నిమ్‌హాన్స్ సమీక్షించింది. వీరిలో 120 మంది రోగులకు కొవిడ్ ఇన్ఫెక్షన్‌తోపాటు న్యూరలా జికల్ అస్వస్థతలు కూడా ఉన్నట్లు తెలిసింది. కాబట్టి రోగులు కోలుకున్న తర్వాత కూడా సుదీర్ఘ కాలంపాటు వారిని పర్యవేక్షించవ లసిన అవసరం ఉన్నట్లు స్పష్టమవుతున్నదని తెలిపారు.

# వాదన కావొద్దు వివాదం



ఆలుమగల మధ్య అలకలు అందమే! వాదోపవాదాలూ.. గిల్లికజ్జాలూ సర్వ సాధారణమే! ఇలా.. గొడవలకు దారితీయని అభిప్రాయబేధాలు మంచివేనట. అవి.. భార్యభర్తల నడుమ బంధాన్ని మరింత బలపరుస్తాయట. అయితే.. ఆ మనస్పర్థలను టీ కప్పులో తుఫానులా తేలిపోనివ్వాలి. నివురు గప్పిన నిప్పులా దాచేస్తే.. అసలుకే మోసం వస్తుంది. ఎంత అన్యోన్యంగా జీవిస్తున్నా.. దంపతులన్నాక ఏదో ఒక విషయంలో మాట పట్టింపులు వస్తుంటాయి. వాదోపవాదాలు, చిన్నచిన్న గొడవలు పడుతుంటారు. అయితే, కొందరు ఇలాంటి గొడవలను మొగ్గలోనే తుంచేసి అనుబంధాలను బలపర్చుకుంటారు. కొందరు మాత్రం.. పెద్దవిగా చేసి బంధాన్ని తెంచేసుకుంటారు. 'ది హెల్దీ మ్యారేజ్' డేటా ప్రకారం.. సగటున ప్రతి జంటా నెలకు రెండుమూడు సార్లు గొడవలు పడుతుంటాయట. వీటిలో చాలావరకు.. ముదరకుండా చూసుకుంటూ, అన్యోన్యంగా ఉంటున్నారు. అందుకే, భార్యభర్తల నడుమ తలెత్తే వివాదాలు పరిమితిలోనే ఉండాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. అప్పుడే.. అపార్థాలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.వాదనకూ, గొడవకూ మధ్య తేడాలను గుర్తించాలి. వాదనలో.. ఏదో ఒక నిర్దిష్ట సమస్యపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. దానిపైనే వాడీవేడీగా చర్చించుకుంటారు. ఒకరు చెప్పేది మరొకరు వింటారు. రాజీపడటం, క్షమాపణలు, వాదనలకు పరిష్కార ప్రయత్నాలూ కనిపిస్తాయి. అదే.. గొడవ పడేవారిలో ఒకరిపై ఒకరికి ప్రతికూల భావనలు ఏర్పడతాయి. అది ఇద్దరి మధ్యా దూరం పెంచుతుంది. మనసు విరిగిపోయేలా చేస్తుంది. చిన్నచిన్న అభిప్రాయభేదాల వల్ల భాగస్వామి ఇష్టాయిష్టాలు తెలుస్తాయి. అందుకు తగ్గట్టుగా నడుచుకునేందుకు అవకాశం దొరుకుతుంది. అంతేకాకుండా.. వాదనలతోనే ముగిస్తే, రాబోయే రోజుల్లో పెద్ద గొడవలు జరగకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన వాదనలు బంధాన్ని, సాన్నిహిత్యాన్ని మరింతగా పెంచుతాయి.

చిన్న మాటే.. పెద్దపెద్ద గొడవలకు నాంది పలుకుతుంది. కాబట్టి, భాగస్వామితో వాదించేటప్పుడు భాషను అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే.. వాదన వివాదానికి దారితీస్తుంది. పరిస్థితి సంక్లిష్టంగా మారుతుందని గుర్తించుకోండి.

కొందరు పాత విషయాలను మనసులోనే పెట్టుకుంటారు. సందర్భం దొరికితే చాలు పాత సంగతులు తోడుతారు. వాటినే తమ అస్త్రాలుగా మలుచుకొని.. భాగస్వామిపై ఎదురుదాడికి దిగుతారు. దాంతో గొడవలు తీవ్రరూపం దాలుస్తాయి. కాబట్టి, మీ తాజా వాదన దేనిగురించో.. దానిపైనే నిలబడండి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215